Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, WEDNESDAY, 10-6-42 * No. 70

315381

చైనాలో జపానుసేనలు పెద్దయుద్ధము సాగించుట

రైలుమార్గమును పట్టుకొనుటకు శత్రువుల ప్రయత్నము

భారత ప్రతిష్టంబనం

—(*)—

పరిష్కారమునకు మరల ప్రయత్నము చేయరు

ఏప్రిల్ 28 ప్రకటనలు స్థిరమైనవి

కామన్సులో ఎమెరీ ప్రకటన

లండను, జూన్ 9:—

నేడు కామన్సుసభలో నొక ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు ఇండియామంత్రి ఎమెరీగారిట్లు చెప్పిరి:—

భారతదేశమునందలి వివిధపక్ష నాయకులతో మరల రాయబారములు ప్రారంభించు విషయమై బ్రిటిషుప్రభుత్వమువారు రవలంబించువైఖరిని ఏప్రిల్ 28 తేదీన లార్డు ప్రివీసీలగు సర్ స్టాఫర్డుక్రిప్సుగారును, నేనును సభవారికి స్పష్టముగా తెలిపియేయుంటిమి."

* * *

[ఇండియావిషయమై ఏప్రిల్ 28 తేదీన కామన్సు సభలో జరిగినచర్చను పరిసమాప్తముగావించుచు ఎమెరీగారిట్లు చెప్పియుండిరి:—

క్రిప్సుసూచనల నుపసంహరించుట వలన భవిష్యత్ భారత రాజ్యాంగవిషయమై ముందు రాయబారములు జరుగు నవకాశము లేదని తలపరాదు. తలుపింకను తెరువబడియేయున్నది. భారతదేశైక్యమే బ్రిటిషు ప్రభుత్వమువారి ఆశయము. సమస్యాపరిష్కారము తమందరి బాధ్యతగాని మనది కాదు. భారతరాజనీతిజ్ఞులు తెలిసికొనునట్లు చేసినప్పుడే సరియైనపద్ధతులు, సరియైనదృక్పథము నేర్పడగలవు.

శ్రీ రాజగోపాలాచారిగారి పాకిస్థాన ప్రణాళిక క్రిప్సు రాయబారముయొక్క ప్రత్యక్షఫలితమైయున్నది. యుద్ధములో తోడ్పడుటకై కాంగ్రెసువారు మరల రాష్ట్రములలో ప్రభుత్వబాధ్యత వహింప సిద్ధముగానున్నచో నధికారము వారి హస్తగతము గావించుటకు ప్రభుత్వమువారు సర్వసిద్ధముగా నున్నారు."

అంతకుపూర్వము సభలో చర్చ ప్రారంభించుచు సర్ స్టాఫర్డు క్రిప్సుగారిట్లు చెప్పియుండిరి.

ప్రస్తుతము మనము చేయదగిన దేమియు లేదు. భారతనాయకు లంగీకరింపగల యే సూచనలనైనను విచారించుటకు మనకు ఓర్పు నిష్కాపట్యమునుండవలెను. వారి సూచనలను విచారించుటకు మన మిష్టపడవలెను....కాగా ప్రస్తుతము భారతదేశరక్షణపై మన సర్వశక్తులు కేంద్రీకరింపవలసియున్నది.....దేశరక్షణవిషయమున భారతీయులు తోడ్పడుచో, మనల నెదుర్కొనుచున్న సమస్యాపరిష్కారమునందు ఒకఅడుగు ముందుకుబోయినవార మగుదుము.]

నెంటుపాల్సు కెతీడ్రల్

150000 పౌనుల నష్టం కలిగెను

లండన్, జూను 9:—

ప్రఖ్యాత సెంటుపాల్సు కెతీడ్రలుకు యుద్ధం మూలమున 150000 పౌనుల నష్టం చేకూరెనని ఆర్చిడీకను తెలిపెను. దేవతాపీఠము వాద్యము ధ్వంసమయ్యెను ఒక బాంబువల్ల భవనమునకు విశేషనష్టం కలిగెను. లండను ప్రాంతములో విమానదాడులవల్ల 18850 చర్చీలు, వాటిహాలులు పాఠశాలలు నాశమైనవని తెలుస్తున్నది.

ధ్వంసము చేయబడిన నాజీ విమానము



స్టూకా తరగతికి చేరినట్టిడైవుబాంబరు బ్రిటిషు శతఘ్నులకు నేలగూలినది.

8 డివిజనుల జపానుసేన పశ్చిమమునుండియు

50వేల సేన దక్షిణమునుండియు వచ్చుచున్నవి

చూషీను నగర మింకను చైనావారివశమందే యున్నది

చంకింగు, జూను 9:—

తూర్పునుంచి పడమరకు చికియాంగు పరగణా కియాంగ్సి పరగణాల మీదుగా పోవునట్టి రైలుమార్గమును పట్టుకొనుటకు జపానువారు అపారముగా సేనలను తీసికొనివచ్చుచున్నారు. సోమవారం సాయంకాలంవరకు చూషీను నగర మింకను చైనావారివశమందే యున్నది. ఒక జపానుదళము పట్టణములో ప్రవేశించెను గాని వెనుకకు తరిమివేయబడెను.

దక్షిణముగా నున్న నాంచాంగునుండి 50 వేల జపానుసైన్యము వచ్చుచున్నది. ఇంకను అధికసైన్యము వచ్చుచున్నది. పశ్చిమదిక్కునుండి 8 డివిజనుల జపానుసేన వచ్చుచున్నది. (వెరశి సుమారు 2 లక్షల జపానుసేన) ఇప్పుడు చైనాలో యీ విధంగా బహ్మాండమైనట్టియుద్ధ మొకటి ప్రారంభమైనది. అని చంకింగు సైనికాధికారి చెప్పెను.

సీనూమియాయోను-పూషాన్పోను చైనాసేనలు తిరిగి ఆక్రమించెను

చంకింగు, జూన్ 9:—

హూపే రంగములో యాంగ్సీనది ఉత్తరతీరమునందున్న చైనాసైనికులు సీనూమియాయో అను మంచి ఆయువుపట్టువంటి ప్రదేశమును తిరిగి ఆక్రమించిరి. ఇది కియాంగ్సింగునకు పడమరగా నున్నది. కియాంగ్సి పరగణాలో నాంచాంగుకు పడమరగానున్న పూషాన్పోనుకూడా చైనాసేనలు తిరిగి ఆక్రమించినవి.

టుంగ్సియాంగును జపానువారు పట్టుకొనిరి

నిన్న 4 వేల జపానుసేన దండెత్తివచ్చి టుంగ్సియాంగును పట్టుకొనెను.

చూషీనుయుద్ధంలో జపాను సేనల నష్టం

చూషీనువద్ద రెండుదినములనుండియు తీవ్రంగా జరుగుచున్నయుద్ధములో గాయపడిన, మరణించిన జపాను సైనికులు 7 వేల మంది కంటె హెచ్చుగా లెక్క తేలిరి. చూషీనునగర మింకను చైనావారి వశమందే యున్నది.

బ్రిటిష్ అమెరికను విమానదళములు చైనాకు వచ్చినవి

కియాంగ్సి పరగణాలోని నాంచంగునకు ఆగ్నేయముగా నున్న టంగ్సీయాంగు నను చైనాసేనలు నిన్న ఖాళీచేసి తూర్పుగా వెడలిపోయెను. బ్రిటిషు విమానదళములను, అమెరికను విమానదళములను చైనాకు వచ్చి చేరినవి.

నాంచంగును చైనాసేనలు రక్షించుచున్నవి

కియాంగ్సి పరగణాకు ముఖ్యపట్టణమైన నాంచంగును రక్షించుటకు జూను 5 తేదీ నుండియు చైనాసేనలు పోరాడుచున్నవి. నాంచంగు వెలుపలి ప్రాంతములలో పోరాటం జరుగుచున్నది. నాంచాంగుకు 62మైళ్లు ఉత్తరంగాఉన్నటూ చాంగుమీదకు చైనాసేనలు తీవ్రంగా దండయాత్రసాగించినవి. జూను 8 తేదీ నుంచి యీపోరాటమును సాగించి జపాను సేనలను చాలా నష్టపరచుచున్నవి.

చూషీనుకు వైరృతిగా ఒకచోట సాధారణమైన పొరులదుస్తులలో తిరుగుచున్న ఒక జపానుపటాలమును చైనావారు కనిపెట్టి, ఆ జపాను పటాలమును పూర్తిగా నాశనముచేసిరి.

లాప్రియోపై అమెరికాదాడి

—(11)—

జపానువారి స్థావరములకు నష్టము

35 నిమిషాల విమానయుద్ధం

న్యూఢిల్లీ, జూను 10:—

యునైటెడు స్టేట్సు సైన్య విమాన బలమునకు చెందిన బరువుబాంబర్లు జూన్ 8 న లాషియోపై జరిపిన దాడియొక్క పూర్తి వివరములు ఇవాళ ప్రకటించబడినవి.

జపానువారి స్థావరములు, ఒకవిమానాశ్రయము, నేలమీద విమానములతో సహా, బాంబుచేయబడినవి. రైల్వేస్టేషను, సామగ్రి, సరఫరాలుకూడ బాంబుచేయబడినవి.

వాతావరణము చాలా ఆధ్వాన్నంగా నున్నందున బాంబర్లు జట్టుగావెళ్లలేకపోయినను, అన్ని తమ లక్ష్యములను చేరగలిగినవి వాటిని జపాను ఫైటర్లు ఎదిరించినవి. ఒక బాంబరు 35 నిమిషాలసేపు ఒక శత్రు విమానముతో ద్వంద్వయుద్ధము చేసినది. ఈపైలటు తన స్థావరమునకు తిరిగి వచ్చినాడు.

ఈ బాంబర్లు వెళ్లినస్థలము కొండలమయము. అప్పుడు గాలివాన చెలరేగు చుండెను. అందువల్ల నాలుగు బాంబర్లు స్వస్థలానికి తిరిగి రాలేదు.

నేవాగ్రాం సంభాషణలు

గాంధి, అజదు, నెహ్రూ సమావేశం

కాంగ్రెసు అధ్యక్షునికార్యక్రమం

వార్ధాగంజి, జూన్ 10:—

కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అబుల్ కలాం అజదు నిన్నరాత్రి యిక్కడికివచ్చిరి. స్టేషనువద్ద పండిత నెహ్రూ స్వాగతమొసంగిరి. పండిత నెహ్రూ గాంధిమహాత్మునితో మాట్లాడిన విషయాలేమిటో, తన అభిప్రాయాలెట్టివో అజదుగారికి తెలియజేసిరని తెలుస్తుంది.

పండిత జవహర్లాలునెహ్రూ గాంధిమహాత్మునితో నిన్నసాయంత్రము యీ ఉదయం కూడా మాట్లాడిరి.

మౌలానా అజదు వార్ధాలో మూడు రోజులుండి తిరిగి బెంగాలు పోయెదరు. యుద్ధమువల్ల బెంగాలులో ఆసామాలో యేర్పడ్డ పరిస్థితులనుగురించి ఆలోచించవలసి యున్నదని వారు చెప్పిరి. ఆతరువాత మౌలానా సింధురాష్ట్రమునకు పోవును. అక్కడికి రావలెనని వారిని కోరిరి.

కాంగ్రెసు వర్కింగుకమిటీ సమావేశం యెప్పుడు జరగాల్సింది యింకా నిర్ణయం కాలేదని మౌలానా అజదు చెప్పిరి.

ఈ ఉదయం మాస్టరుగారాయకులును సేవాగ్రాంలో ఒకరో కలసి ఒకరి అభిప్రాయముల నింకొకరికి దెల్పుకొనుచున్నారు. ఈ సాయంత్రానికి గాంధిమహాత్ముడు వార్ధా వస్తారనిన్ని, అక్కడే సంభాషణలు జరుగుననిన్ని తెలియుచున్నది.

నేషనలు హెరల్డు పత్రిక

పన్నెండువేలరూపాయలు ధరావతు కట్టుట

లక్నో, జూన్ 9:—

నేషనలు హెరల్డుపత్రిక కీపరు 6000 రూపాయలను, ప్రింటరు పబ్లిషరు 6000 రూపాయలను లక్నోజిల్లా మేజస్ట్రేటుకోర్టులో ధరావతు కట్టారు.

లండన్, జూన్ 9:—

శ్రీ మడగాస్కరుదీవి యొంతభాగము మిత్రమండలి స్వాధీనంక్రింద వచ్చినదని అడిగిన ప్రశ్నకు బ్రిటిషు యుద్ధమంత్రి సర్ జేమ్సు గ్రిగ్ గారు కామన్సుసభలో ప్రత్యుత్తరమిస్తూ మడగాస్కరు వ్యవహారముల వివరాలను బహిరంగముగా దెలుపుట భావ్యం కాదని చెప్పిరి.

హెడ్రిక్‌గారు

దేశమునకై ప్రాణమర్పించిన త్యాగి

హిట్లరు ప్రశంస

బర్లిన్, జూను 9:—

బర్లినులో రీచ్ ఛాన్సలరీయొక్క మొసెయిక్ హాలులో జరిగిన హెడ్రిక్‌గారి అంత్యక్రియల సమయమున హిట్లరు, హిమ్లరు, గోరింగ్‌గార్లు హాజరయ్యారని జర్మను రేడియో చెప్పెను.

కీలుబొమ్మగానుండే జెక్కు అధ్యక్షుడు హాచాగారుకూడా హాజరైయుండిరని తెలుపబడెను. హెడ్రిక్ చావుమూలమున జాతీయ సోషలిస్టు ఉద్యమం జర్మనుప్రజలకు మరొకమారు త్యాగ మొనర్చినట్లయినదని హిమ్లరుగారు హెడ్రిక్‌ను ప్రశంసిస్తూ మాట్లాడుతూ యీబా చెప్పిరి:—హెడ్రిక్ మంచి యోగ్యత కలిగియుండెను. గెస్టాపో ప్రధానిగా నుండిన కాలంలో అతడు దుఃఖకరమైన అనేక కష్టమసపనులు చేయవలసియుండెను. ఆస్ట్రియాలోను, జెకోస్లావేకియాలోను ప్రజల ప్రతికూలభావాలు అతడు బాగా నెరిగియుండియే గొప్ప న్యాయబుద్ధితో వాటిని అంతమొందింప యత్నించెను. హెడ్రిక్ నిగర్వంతో పనిచేస్తూయుండెను. అతి డెప్పుడూ తనకు రక్షణబద్దని అంటూయుండెను. ఒకమారు అతనికి ఇంగ్లీషు బాంబు యొకటి తగిలెను. ఇటీవల హంతకునిచే తుపాకి దెబ్బ తిన్నప్పటికి లక్ష్యంచేయక హంతకునిమీద గుండ్లు ప్రేల్చెను. అతనికై మనం పగదీర్చుకొనుట కర్తవ్యం.

డర్బానులో హఠాత్తుగా బ్లాకవుటు

మారిట్జుబర్గులో విమానదాడి హెచ్చరిక

డర్బాన్, జూను 9:—

ఇవాళరాత్రి డర్బానులో ఆకస్మాత్తుగా దీపాలన్నీ ఆర్పివేయబడినవి. మారిట్జుబర్గులో విమానదాడిహెచ్చరిక మోగినది.

ఈ విధంగా బ్లాకవుటు చేయుటకు కారణము తెలుపబడలేదు. రేవులోనుండినకొన్ని నావలకు చెందినవారిని తక్షణమే తమ నావలకు తిరిగి రావలసిన దని సినిమాతెరలమీద నోటీసులు ఇవ్వబడినవి. ముఖ్యమైనస్థలములలో బలమైనకాపలా ఉంచబడినది. వీధులలో జనం ఆందోళనతో గుమికూడిరి. లండను సైనుప్రకారము రాత్రి 11-40 కి డర్బానులో దీపాలు మళ్లీ వెలిగించలేదు మారిట్జుబర్గులో భద్రనాదము మోగలేదు.

దేశానికై ప్రాణమర్పించిన త్యాగి

జర్మనీయొక్క ఉన్నతగౌరవబిరుదమును హిట్లరు హెడ్రిక్‌యొక్క హృదయానికి గుచ్చి పూలగుత్తి నొకదానిని శవపేటికమీద పెట్టుతూ హెడ్రిక్‌గారు ఉత్తమజాతీయ సోషలిస్టులలో నొకరై యుండిరనియు దేశానికి ప్రాణమర్పించిన త్యాగియనియు హిట్లరు నుడివెను.

హిట్లరు అనంతరం హెడ్రిక్‌యొక్క చిన్న కుమారులను ఆలింగనం చేసుకొన్న తరువాత హాలువదలి వెళ్లిరి.

హిట్లరు అంత్యక్రియలకు హాజరవుతాడనే వార్త అతడు మధ్యాహ్నం 3 గంటలకు ప్రవేశించువరకు రహస్యంగా నుండెను.

ఆక్సిసు సరఫరా నావలపై దెబ్బ

నాలుగు ఓడలు, ఒక ఇటాలియను డిస్ట్రాయరు మంపు

మధ్యధరా సముద్రమున బ్రిటిషు జలాంతర్గామి చర్య

లండను, జూన్ 9:—

అడ్మిరాల్టీవారు ఇట్లు ప్రకటించిరి:—

కమాండరు జే. డబ్ల్యు. లింటన్, డి. యస్. సి. ఆర్. యన్. నాయకత్వమున జలాంతర్గామి "టర్బులెంటు", మధ్యధరా సముద్ర మధ్యభాగమున అత్యంత జయప్రదంగా తాపలు జరిపి, లిబియాకు వెళ్లెను. ఆక్సిస్ సరఫరా మార్గములపైన గట్టిదెబ్బ తీసినది.

కడపటి తిరుగుచుండు కాలమున "టర్బులెంటు" మూడు మధ్యరకం సైజు సరఫరా నావలను, ఒక 1428 టన్నుల నావిగటోరి రకం ఇటాలియను డిస్ట్రాయరును, ఒక చిన్న వర్తకనావను ముంచివేసినది.

రెండు మధ్యరకం సైజు సరఫరా నావలు సామగ్రి భర్తీగా ఎక్కించుకొని రెండు ఇటాలియను డిస్ట్రాయర్ల రక్షణక్రింద వచ్చుచుండినవి. "టర్బులెంటు" వాటిపై దెబ్బతీసి, ఆ రెండు సరఫరానావలనేగాక రక్షణగానుండిన డిస్ట్రాయర్లలో ఒకదానిని కూడ ముంచివేసినది. ఆ జలాంతర్గామి ముంచిన మూడవ సరఫరానావ మరొక కాన్వాయిలో ఉండెను. పేలుడు వస్తువులతో నిండిన ఒక చిన్న వర్తకనావనుకూడ ముంచివేసినది.

సెబాస్టపూలు ముట్టడి-భీషణమగు దాడులు

రషియనులు ధైర్యముగా జర్మనులను మరలించుచున్నారు

శత్రునష్టము విపరీతముగా నున్నది

లెనిన్గ్రాడురంగంలో 4 రోజుల పోరాటము

రషియనులకనుకూలముగా ముగియుట

మాస్కో, జూను 9:—

సెబాస్టపూలువై జర్మనుఒత్తిడి అనుక్షణము అధికమగుచున్నది. ఇంతవరకు జర్మను దాడులనన్నిటిని రషియనులు తిరుగగొట్టిరి. కాని ఎంత నష్టం కలిగినను శత్రువు తన పట్టుదల విడుటలేదు. క్రిమియాలో రషియనుల వశమందున్న ఆఖరు పట్టణము సెబాస్టపూలే. ఇది శత్రువశమైనచో క్రిమియా యావత్తు శత్రువశమగును.

మాస్కో, జూన్ 9:—

క్రిమియా పశ్చిమభాగములో సెబాస్టపూలు రంగంలో శత్రువులు సలిపిన దాడులన్నిటిని మరలించినట్లు రషియను ప్రకటన తెలుపుచున్నది.

రషియాతో యుద్ధము ప్రారంభించినది మొదలు, సెబాస్టపూలును పట్టుకొనుటకు జర్మను లింతవరకు రెండుమార్లు ప్రయత్నము చేసిరి. ఇప్పుడు చేయుచున్న ప్రయత్నము మూడవది. అనేక కాల్బల డివిజనులను, టాంకులను విమానములను జర్మను లుపయోగించుచున్నప్పటికిని రషియనులు తిరుగు దాడులు సలిపి జర్మనులను అదుపులోనుంచుచున్నారు. ఇట్లు తిరుగుదాడులు గావించిన రెండుచోట్లలో ఒకచోట రషియనులు గెలుపొందిరి. రెండవచోట పరిస్థితులు క్రమముగా వారి కనుకూలముగా మారుచున్నవి. తాము పంపిన మొదటిసేన రషియనుసేనలను ఏమియూ చేయజాలకపోవుటచూచి రెండవ సేనను జర్మనులు పంపవలసివచ్చెనని రషియను సైనిక పత్రికయగు రెడ్‌స్టార్ ప్రకటించెను.

క్రిమియాలో రషియనుల ఆఖరు స్థానము

స్టాక్‌హోం, జూన్ 9:—

తటస్థదేశమగు స్వీడెనునుండివచ్చిన వార్తలలో సెబాస్టపూలుపై మాటిమాటికి దాడి నడలుచున్న జర్మనులు నెట్టివేయబడినట్లును విశేషనష్టమునకు లోనైనట్లును కలదు కాని క్రిమియాలో ఇంకను రషియనుల చేతిలో మిగిలియున్న ఆఖరుస్థలమగు ఈ సెబాస్టపూలును యెట్లయినను వశపరచుకొని యావత్తు క్రిమియాను తమ ఆధీనములోని కి తెచ్చుకొను పట్టుదలతో జర్మను లెంతనష్టమగునను భరించుటకు సర్వసిద్ధముగా నున్నారు.

రషియనుల బలాబలములు

ఇచ్చట రషియనులకు కావలసినన్ని విమానములు వచ్చినవి. ముందుకు త్రోసికొనివచ్చుచున్న జర్మనులను నిలువరించు రషియను కాల్బలములకు ఈ విమానములు వత్తాసి యిచ్చుచున్నవి. సెబాస్టపూలు కోటలో తుపాకులకు ఫిరంగులకు ఏమియు కొదువలేదు. కోట అడుగున భూగర్భములో ఆయుధ సామగ్రి తయారుచేయు ఫ్యాక్టరీలు కలవు. రషియనులకు ఇచ్చట విమాన బలము బాగా ఉన్నప్పటికిని విమానములు నిలిచియుండుటకు తగిన విమానాశ్రయములమాత్రము చాల కొద్ది. ఈ ఒక్క విషయములో తప్పితే రషియనుల బలమున కేమియులోటు లేదు.

జర్మను సైన్యము విజృంభించుటకుకొన్ని రోజులు పూర్వమునుండి సెబాస్టపూలుపై విజృంభణంగా బాంబులు వేసి నాశనముచేయుటకు జర్మనువిమానములు ఎన్నిమార్లో ప్రయత్నము చేసెనుగాని అవి పట్టణమువద్దకు రాకముందే ప్రతిమారును నివారింపబడి నిష్ఫలమొనరింప బడినవి.

(4 వ పేజి చూడుడు)



కావలెను

ఏలూరు మ్యునిసిపాలిటీలోని ఆయుర్వేద, యూనానీ ఆస్పత్రులలో స్త్రీ నర్సింగ్ ఆర్డర్లీస్‌గా పనిచేయుటకు అర్హత గల్గిన వారి వద్దనుండి, 30-6-42 లోగా దరఖాస్తులు కోరబడుచున్నవి.

అర్హతలు, వయస్సు, అనుభవము, కులము వివరముగా దెలుపవలెను. ప్రతి దరఖాస్తుతోను రు. 1/- రుసుము పంపవలెను. ఈ రుసుము ఏ పరిస్థితులలోనూ వాపసు చేయబడదు.

టి. ఏ. నరసారెడ్డి,
కమీషనర్.

రాయలసీమ కో-ఆపరేటివు యిన్‌స్టిట్యూట్ లిమిటెడ్, అనంతపురం.

కాలేజి కోర్సుకుగాని, పబ్లిక్ సర్వీసుకుగాని అర్హులై యున్నవారును లేక యింకను యెక్కువ అర్హతలు కలిగియున్నవారును పై యిన్‌స్టిట్యూటులో చేరుటకు దరఖాస్తులు పంపుకొనవచ్చును. పదరు దరఖాస్తులు అనంతపురం, కడప, కర్నూలు, హోస్‌పేట (బళ్లారిజిల్లా) చిత్తూరు కో-ఆపరేటివు సెంట్రల్ బ్యాంకులద్వారా 1942 జూన్ 20-వ తేదీలోగా పంపుకొనవలెను. ట్రైయినింగుకోర్సు 1942 జులై 2-వ తేదీనుండి తొమ్మిది మాసములవరకు నుండును కో-ఆపరేషను, బుక్ కీపింగ్, బ్యాంకింగ్, ఆడిటింగు విషయములు నేర్పబడును. కోర్సుకు ట్యూషన్ ఫీజు రు 40/- లు.

అనంతపురం, 8-6-42. } పి. బాయప్పరెడ్డి, ప్రెసిడెంటు.

నోటీసు

మదనపల్లె డిస్ట్రిక్టు మునసబ్ కోర్టు
అ. నెం. 67/1942

వాది:-మదనపల్లె లక్ష్మీకాంతనిధి లిమిటెడ్ (In liquidation) by Official Liquidator శ్రీ కే. వెంకటరావు.

ప్రతివాదులు:—1. బెడుదూరి జయలక్ష్మమ్మ, 2. గంగారపు లక్ష్మమ్మ.

వాది కంపెనీపేర పోతీ అప్పిశెట్టి దుర్గమ్మ 2-7-32 న రు. 1,000 వెయ్యి రూపాయలకు వ్రాయించి యిచ్చిన రిజిష్టరు చూపుడు అడుమానము బాకీని రాబట్టుకొనుటకు నెంబరు దాఖలుచేయబడినది. 2-వ ప్రతివాది అడుమానము దాఖలా ఆస్తిని అడుమానమునకు తరువాత విక్రయించుకొని వుండేటందున, ఆమెను కూడా పార్టీగా చేర్చబడినది. సదరు వ్యాజ్యము 6-7-42 నాటికి వాయిదా వేయబడినది. కాన 2-వ ప్రతివాదికి యేలాటి అభ్యంతరము కాని, వాదము గాని, వుండిన 6-7-42 న పగలు 11 ఘంటలకు పై కోర్టు యెదుట స్వయముగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయి చెప్పుకోవలెను లేనంతట యెక్సుపార్టీ చేసి వ్యాజ్యము పరిష్కరింపబడును.

మదనపల్లె, 7-6-42. } సి. రామారెడ్డి, బి.ఎ.బి.ఎల్., వాది వక్కీలు.

శాస్త్రీయమైన హోమోపతీ మందులు, గ్రంథములు, మందులపెట్టెలు మొదలగునవి సరసమైన ధరలకు దొరుకును.
డాక్టరు లంక రామారావు,
కానూరగ్రహారము, కానూరుపోస్టు.

"పల్నాటి పౌరుషము"
(నాటక) అశోకవనము; రామదాసు; కురంగి (కావ్య) ఒక్కొక్కటి 10 అ. పాపులలో! కావ్యకళత్వమూనూర్చుటంచే సామాన్యులమగుడా మెప్పించువాడు కవి. (బంగారు నామముల రామచంద్రరావు, ప్రాడీపేట, గుంటూరు.)

Rs. 5000 REWARD

దిగంబర మునిపుంగవునిచే కనిపెట్టబడినది. రసవిషాదులు చేర్పక కస్తూరి, బంగారు, హిమాలయ పర్వత వనమూలికలతో ముసలితనము లోకములో లేకుండ చేయుటకు, వీర్యపుష్టత్వము లేనివారికి వీర్యశక్తి కలిగించుటకు, సంతాన ప్రాప్తిలేని స్త్రీలకు పుత్రభిక్ష పెట్టుటకు ప్రయత్నించి ఈ మహాయోగరాజము వెల్లడిచేయుట కవకాశము కలిగించితిమి.

గుణములేనిచో డబ్బు వాపసుచేయుదుము. గంటలో వీర్యమును గట్టిపరచి ఉల్లాసము కలిగించును. 60 మాత్రలు రు. 5, తైలంలం సెంటెడ్ క్రీమ్ రు. 3 సీసా (పైఖర్చులు)
Dr. A. S. Murthy, Chicacole.

ఘనసార చందిని

శరీరోగమునకు వజ్రాయుధము. ఎరుపు, తెలుపు, పసిమి మొదలగు అందు శరీరోగములను స్త్రీల కుసుమవ్యాధులను ఖండించును. సీసా 1-కి రు. 1-4-0 పోస్టేజి. ప్రత్యేకం. అనుపానమునకుచందిని అత్తరుసీసా రు 0-8-0
పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం పెరిదేపి, నెల్లూరుజిల్లా, నెం. 3.

గంటల పంచాంగం

చిత్రభాను సం॥ అ॥ జ్యేష్ఠ బ॥ త్రయో॥
1942 సం॥ జూన్ 11 గురువారం
సు॥ త్ర రా 9-28 భ ఉ 9-7 వర్జ్యం రా 10-12 మొ 11-57 కు.
బ॥ చతుర్దశి జూన్ 12 శుక్రవారం
సు॥ చతు రా 11-7 కృ ప 11-19 వర్జ్యం లే 4-58 మొ.

ఆంధ్రపత్రిక
1942 సం॥ జూన్ 10-వ తేది
బుధవారము

బ్రిటను - ఇండియా

భారతరాజ్యాంగ ప్రతిష్టంభనను తొలగించుటకు దేశీయనాయకులతో మరల రాయబారములు సాగించుటను గురించి భారతమంత్రి ఎమరీ యొసగిన సమాధానము, బ్రిటిషు ప్రభుత్వ వైఖరియం దెట్టి మార్పును సూచింపదు. ఎమరీగారి సందర్భమున, గత ఏప్రిలు 28 తేదీన తాము, క్రిప్సుగారును గావించిన ప్రకటనల నుదహరించిరి. ఆప్రకటనలందు, క్రిప్సు సూచన లుపసంహరించుకొనబడెననియు, కాని అంతిమ మాత్రమున రాజీ ప్రయత్నములకు ద్వారము మూసివేయబడెనని తలంప రాదనియు దెలుపబడెను. ఉభయపక్షములును రాజీప్రయత్నములను చురుకుగ సాగించుకొనుచున్ననే దప్ప, ద్వారము తెరచియున్నను, మూసియున్నను గూడ ఫలిత మొక్కటే. భారతీయులపక్షమున మాటలాడుటకు, ఏ ఒక్క జాతీయ సంస్థకు గాని అధికార మున్నదని బ్రిటిషు ప్రభుత్వమువారంగీకరించుట లేదు. అందుచే భారతదేశము తరపున ఏ రాజకీయ పక్షమువారు గాని బ్రిటనుతో రాజీరాయబారముల సాగింపగల్గుట అసాధ్యము. కనుక, ఉభయ దేశములకును నిజముగ రాజీ ఏర్పడవలెననిన యెడల, బ్రిటిషుప్రభుత్వమే రాయబారముల సాగింపవలసి యున్నది. బ్రిటను అందు కంగీకరింపనంత వరకు, రాజీకోర కాంగ్ల ప్రభుత్వమ అంత ఆతురపడుట లేదని తలంపవలసియున్నది.

బ్రిటిషు ప్రభుత్వమీ విధముగ భీష్మించి కూర్చునుటవలన, ఆంగ్ల భారత సంబంధములు, రానురాను మరింత విషమ మగుచున్నవి. సంయుక్తరాష్ట్రములందును మరికొన్ని ఇతర ప్రాంతములందును అధికారులీ సమయముననే తీవ్ర మగు నిర్బంధవిధానమును గూడ సాగించుచున్నారు. రఫి అహమ్మద్ కిద్వాయిగారివంటి కాంగ్రెసు నాయకుల అరెస్టులును, నేషనలు హెరాల్డు పత్రికపై ధరావతుల ఉత్తరువును, కాంగ్రెసు జాతీయోద్యమ సంఘ కార్యాలయమును సోదాచేయుటయు జూడ, దేశమునందలి జాతీయోద్యమముపై ధ్వజమెత్తి సంఘర్షణ పెట్టుకొనుటకు అధికారులు నిశ్చయించుకొనినటు లున్నదని కాంగ్రెసు అధ్యక్షులగు మౌలానా అబుల్ కలాం అజదుగారు హెచ్చరించిరి. కాంగ్రెసు ఇంతవరకును యుద్ధనిర్వహణమున సహకార మొనర్చుకున్నను, చురుకుగ ప్రతిఘటించుట లేదు. అందును, కాంగ్రెసు సంఘము లన్నియు నిపుడు, శత్రుదాడులనుండి ప్రజలను ఆత్మరక్షణకు సంసిద్ధులుగ నొనర్చు కార్యమున నిమగ్నమై యున్నవి. ఇట్టి స్థితియందు అధికారులు కాంగ్రెసుపై నిర్బంధ విధానమును ప్రారంభించుచో, శత్రునిరోధ ప్రయత్నములు భగ్నమగుటయె గాక, ఆ సేతు హిమాచలమును, ఒక్కమారుగా, బ్రహ్మాండమగు జాతీయ సంక్షోభమును దెచ్చిపెట్టినవారయ్యెదరు. అరెస్టుల వలనను, శిక్షలవలనను, సాధారణ ప్రజాహిత కార్యక్రమమును సాగించుకొనుట గూడ దుస్సాధ్యముగ నొనర్చబడినపుడు, అధికారుల సవాలును అంగీకరించుటతప్ప, కాంగ్రెసువంటి జాతీయసంస్థకు మార్గాంతర ముండదు.

బ్రిటిషు రాజకీయ నాయకులీ సమయమున అట్టిపరిస్థితులు సంభవింపకుండ జాగ్రత్తపడవలెను. దేశమున ప్రజలలో తీవ్రమగు అసంతృప్తి వ్యాపించియున్నపుడు శత్రు దండయాత్రలనిరోధించు టెంత అసాధ్యమో బ్రిటిషు ప్రభుత్వము వారు బ్రహ్మయుద్ధానంతరమైన దెలిసికొని యుండవలెను. ఇటీవల వివిధవర్గములయం దేర్పడిన భిన్నాభిప్రాయములవలన కాంగ్రెసు దుర్బలమై పోయెననియు అందుచే నిర్బంధచర్యలచే దానిని అణచివేయ గలమనియు, తలంచుట చాల పొరబాటు. అట్టి చర్యలు నిష్ఫల మగుటయె గాక వానివలన యుద్ధ నిర్వహణము గూడ కష్టమగును. ఇట్టిస్థితిని తప్పింపవలెననినయెడల, బ్రిటిషు ప్రభుత్వము నిర్బంధ చర్యలవదలి, దేశీయ నాయకులతో గౌరవప్రదమగు "రాజీ" కి ఎంతత్వరితముగ ప్రయత్నించిన నంతమంచిది.

వ్యాఖ్యలు-విమర్శలు

"ఆసియాఖండం ఇంతవరకూ పాశ్చాత్య దేశస్థులకు తమవస్తువులు విక్రయించుకునే విపణి వీధిగాను, రబ్బరు, తగరం, నూనె మొదలయిన ముడిపదార్థాలను సరఫరాచేసే విశాలభూభాగంగానూ, బానిసలవలె కూలిపనిచేసేవారిని పుక్కలంగా సప్లయి చేసే దేశంగానూ పరిగణింపబడుతూవచ్చింది ఆసియా ఈదుస్థితిని ఇంకమీదట సహింపలేదు." అని చైనా విదేశాంగమంత్రి టి. వి. సూంగ్ గారన్నమాటలను పాశ్చాత్య జాతులవారందరూ తప్పక గమనించాలని కోరుతున్నాం.

* * *

పాశ్చాత్య దేశాలవారు స్వార్థపరత్వంచేత ఆసియా, ఆఫ్రికాఖండజాతులను పైకెరాలీయక అణచిపెట్టి వుండటంచేతనే ప్రపంచంలో తరుచుగా ఈయుద్ధాలు సంభవిస్తూన్నాయి. పాశ్చాత్యులు ఏనాడైతే తమ సామ్రాజ్యకాంక్షను విడనాడి ప్రపంచంలోని ప్రజలందరూ సమానస్వత్వాలను అంగీకరిస్తారో అప్పుడిక నేడు చెలరేగుతూవుండే యుద్ధాలవంటి యుద్ధాలకు అవకాశమే వుండదు. కలవారూ లేనివారూ అని వుండటంచాతనే చీటికి మాటికి కలహాలు జనిస్తూవుండటం.

* * *

ఆసియా ఖండానికి రాచకీయ స్వాతంత్ర్యమూ, ఆర్థిక న్యాయమూ ఈరెండూ చైనా యుద్ధంవల్ల ఆశిస్తున్న ప్రయోజనాలనీ, ఈ రెంటిలో ఏది లోపించినా రెండోది అసాధ్య మనీ సూంగ్ గారు చెబుతున్నారు. పతితమైవున్న ఆసియాఖండ జాతులకు ఆర్థిక రాచకీయ అభ్యుదయం కలిగిన మరుక్షణమే ప్రపంచంలో శాంతి, సామరస్యాలు నెలకొనటానికి అవకాశాలున్నవి. ప్రపంచ జనాభాలో దాదాపు సగభాగమైన ఆసియాఖండ జాతులు స్వతంత్రులైనపుడు ప్రపంచానికి తరణోపాయం లభించినట్టుకాదామరి?

* * *

చీనాపట్ల ఎంతటి సానుభూతి కలిగివున్నప్పటికీ అస్వతంత్రమైన భారతదేశం చైనాకు నైతికంగా మాత్రమేతోడ్పడగలదు. బ్రిటను, అమెరికాలస్థితి అట్టిదికాదు. స్వార్థంచూచుకున్నా, పరమార్థం చూచుకున్నా బ్రిటను అమెరికాలు ఈ సమయంలో చైనాకు ఆర్థిక, ఆయుధసహాయం యావత్తూ చేయటం అవసరం. చైనా రాచకీయవ్యవహారశాఖాధికారి డాక్టరు టి యస్. కియాంగ్ గారు నుడివినట్టు బ్రిటను, అమెరికాలు చైనాను బలపరచినకొద్దీ జపానూ ఉద్ధృతం తగ్గిపోవచ్చు. కోరల్ మిడ్‌వే సముద్ర యుద్ధాల్లో జపాను స్థితి కోరలు తీయబడిన పాము సామెతైంది. ఈ తరుణంలోనే బ్రిటను అమెరికాలు చైనాకు సాయపడి, భారతదేశానికి స్వతంత్రం కట్టబెట్టితే యుద్ధం పరిసమాప్తి చెందటమూ, శాంతి పునస్థాపితం కావటమూ రెండూ సమకూరగలవు.

* * *

తిరుపతి దేవస్థానంవారి యాజమాన్యకింద తిరుపతిలో భిక్షుకశరణాలయం వొకటి ప్రారంభించబడినందుకు దేవస్థానం కమిటీవారిని అభినందిస్తున్నాము. అనాథులూ, దర్శదరిద్రులూ, వికలాంగులూ ఐన యాచకులకు అన్నవస్త్రాలివ్వటంకంటే ఉత్తమమైన కర్మం మరొకటివుండదు. భక్తులు భగవంతుడికి సమర్పించుకునే ద్రవ్యంలో కొంతభాగం ఈ విధంగా వినియోగపడటం ప్రశంసించదగినవిషయం. ఇంతటితోనైనా తిరుపతి గుండకు వెళ్లుయాత్రికులకు దారిపొడుగునా కూచుకుల యాతన తప్పుతుందేమో!

* * *

శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారు నిన్నటిదినం కార్మికసభలో మాట్లాడుతూ జస్టిసు పక్షనాయకుడైన పెరియార్ రామసామి నాయకరుకూ, తమకూ ఈరోడులో జరిగిన సంభాషణను గురించి సభ్యులడిగిన ప్రశ్నలకు సరి అయిన సమాధానం చెప్పలేదు వేర్వేరు రాచకీయ కక్షులకు చెందినంతమాత్రాన తాము, పెరియార్ గార్లు కలిసిమాటాడటం దోషమని ఎవ్వరూ అనలేరు, అనరు కూడాను. ప్రజలు ఆచార్యులుగారిని అడిగేదల్లా కాంగ్రెసును అంతరింప చేయటాన్ని గురించీ, ద్రావిడస్థానంకోసమై సి. ఆర్. శ్రీ. లు చేతులు కలపటాన్ని గురించీ రామస్వామినాయకర్ గారు చెప్పిన మాటలు నిజమా, అబద్ధమా అనే.

* * *

ఈమాటలకు ఆచార్యులుగారు అతి చాకచక్యంగా, ఆకును అందకుండానూ, పోకను పొందకుండానూ సమాధానం చెప్పారు. 'నాయకరుగారు నన్ను తనవైపు తిప్పటానికి ప్రయత్నించవచ్చు. నేను నాయకరుగారిని నాపక్షం తిప్పటానికి యత్నించవచ్చు. ఈ రెండూ రాచకీయాల్లో సహజమే.' అన్నారు. నిజమేకావచ్చు. కాని, పెరియార్ గారి ప్రకటననుబట్టి కాంగ్రెసు నుహతమార్చటానికీ, ద్రావిడస్థానాన్ని ప్రత్యేకించటానికి ఆచార్యులవారు అంగీకరించారని కదా తేలింది. అదీగాక కాంగ్రెసులో ఉత్తరదేశస్థుల ప్రాబల్యం తీసివేస్తే నాయకర్ గారు తాము కాంగ్రెసులో చేరతామన్నారట కదూ? ఇందుకు కూడా ఆచార్యులవారు అంగీకరించారా?

* * *

పాకిస్థానం యిస్తామని జిన్నా గారిని భ్రమపెట్టినట్టే ద్రావిడస్థానం రానిస్తానని రామస్వామి నాయకర్ గారికి ఆచార్లుగారు ఆశలు కల్పించారా? అట్లా కానిపక్షంలో ఆ సంగతి అపందిగ్ధంగా పైసభలో ఎందుకు పకటించలేదు?

డచ్చిహార్బరు నౌకాయుద్ధం

—(11)—

వివరములు తెలియుట లేదు

అడ్మిరల్ నిమిట్జుకు అభినందనములు

వాషింగుటను, జూన్ 9:—

డచ్చిహార్బరుప్రాంతమున నౌకాయుద్ధ మొకటి జరుగుచున్నదని అనుకొంటున్నారు. కాని దాని గురించి భోగట్టానీమిన్నీ యునైటెడుస్టేట్సు నౌకాశాఖవారు ఇవ్వలేకున్నారు.

మిడ్వేలంకవద్ద జరిగిన ఆకాశసముద్ర యుద్ధమునందు నౌకాదళము చేసిన అద్భుతమైన పనిని అభినందించుచూ, పసిఫిక్ నౌకాదళ సర్వసేనాని అడ్మిరల్ నిమ్జుకు స్టాఫ్ అధికారి జెనరలు మార్షలు సందేశ మంపినాడు. ఆ యుద్ధమున హవాయినాయకుడు లెఫ్టినెంటు జెనరలు ఎమ్మర్సన్ అడ్మిరల్ నిమిట్జుతో సహకారము చేయుటయందు చూపిన నైపుణ్యమును జెనరలు మెచ్చుకొనుచూ, సైన్యబాంబరు సిబ్బందికి తన వందనములు తెలుపవలసిన దని జెనరల్ ఎస్తున్సు కోరెను.

రూజువెల్టు బ్రాడ్కాస్టు ప్రసంగం

లండన్, జూను 9:—

సంయుక్తదేశాల దినోత్సవం సందర్భమున రూజువెల్టు అధ్యక్షుని సందేశం రాబోవు ఆదివారం ఉదయం 9-50 (జియంటి) గంటలకు అమెరికాయంతటను బ్రాడ్కాస్టు చేయబడును.

చైనాను బలపరచినకొద్దీ జపాను ఉద్ధృతం తగ్గిపోవచ్చు. కోరల్ మిడ్‌వే సముద్ర యుద్ధాల్లో జపాను స్థితి కోరలు తీయబడిన పాము సామెతైంది. ఈ తరుణంలోనే బ్రిటను అమెరికాలు చైనాకు సాయపడి, భారతదేశానికి స్వతంత్రం కట్టబెట్టితే యుద్ధం పరిసమాప్తి చెందటమూ, శాంతి పునస్థాపితం కావటమూ రెండూ సమకూరగలవు.

* * *

తిరుపతి దేవస్థానంవారి యాజమాన్యకింద తిరుపతిలో భిక్షుకశరణాలయం వొకటి ప్రారంభించబడినందుకు దేవస్థానం కమిటీవారిని అభినందిస్తున్నాము. అనాథులూ, దర్శదరిద్రులూ, వికలాంగులూ ఐన యాచకులకు అన్నవస్త్రాలివ్వటంకంటే ఉత్తమమైన కర్మం మరొకటివుండదు. భక్తులు భగవంతుడికి సమర్పించుకునే ద్రవ్యంలో కొంతభాగం ఈ విధంగా వినియోగపడటం ప్రశంసించదగినవిషయం. ఇంతటితోనైనా తిరుపతి గుండకు వెళ్లుయాత్రికులకు దారిపొడుగునా కూచుకుల యాతన తప్పుతుందేమో!

* * *

శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారు నిన్నటిదినం కార్మికసభలో మాట్లాడుతూ జస్టిసు పక్షనాయకుడైన పెరియార్ రామసామి నాయకరుకూ, తమకూ ఈరోడులో జరిగిన సంభాషణను గురించి సభ్యులడిగిన ప్రశ్నలకు సరి అయిన సమాధానం చెప్పలేదు వేర్వేరు రాచకీయ కక్షులకు చెందినంతమాత్రాన తాము, పెరియార్ గార్లు కలిసిమాటాడటం దోషమని ఎవ్వరూ అనలేరు, అనరు కూడాను. ప్రజలు ఆచార్యులుగారిని అడిగేదల్లా కాంగ్రెసును అంతరింప చేయటాన్ని గురించీ, ద్రావిడస్థానంకోసమై సి. ఆర్. శ్రీ. ఆర్. లు చేతులు కలపటాన్ని గురించీ రామస్వామినాయకర్ గారు చెప్పిన మాటలు నిజమా, అబద్ధమా అనే.

* * *

ఈమాటలకు ఆచార్యులుగారు అతి చాకచక్యంగా, ఆకును అందకుండానూ, పోకను పొందకుండానూ సమాధానం చెప్పారు. 'నాయకరుగారు నన్ను తనవైపు తిప్పటానికి ప్రయత్నించవచ్చు. నేను నాయకరుగారిని నాపక్షం తిప్పటానికి యత్నించవచ్చు. ఈ రెండూ రాచకీయాల్లో సహజమే.' అన్నారు. నిజమేకావచ్చు. కాని, పెరియార్ గారి ప్రకటననుబట్టి కాంగ్రెసు నుహతమార్చటానికీ, ద్రావిడస్థానాన్ని ప్రత్యేకించటానికి ఆచార్యులవారు అంగీకరించారని కదా తేలింది. అదీగాక కాంగ్రెసులో ఉత్తరదేశస్థుల ప్రాబల్యం తీసివేస్తే నాయకర్ గారు తాము కాంగ్రెసులో చేరతామన్నారట కదూ? ఇందుకు కూడా ఆచార్యులవారు అంగీకరించారా?

* * *

పాకిస్థానం యిస్తామని జిన్నా గారిని భ్రమపెట్టినట్టే ద్రావిడస్థానం రానిస్తానని రామస్వామి నాయకర్ గారికి ఆచార్లుగారు ఆశలు కల్పించారా? అట్లా కానిపక్షంలో ఆ సంగతి అపందిగ్ధంగా పైసభలో ఎందుకు పకటించలేదు?

బీర్‌హాకీంవద్ద యుద్ధతీవ్రత

శత్రుసప్లయి మార్గముపై బ్రిటిష్ వారు దెబ్బతీయుట

కెయిరో, జూన్ 10:—

యుద్ధతీవ్రత బీర్‌హాకీంవద్దనే గాని చైట్సు బ్రిజ్జివద్ద లేదనియూ, బీర్ హాకీం వద్ద శత్రుసేనను బ్రిటిషు విమానములు పలు విధముల కేడించెననియూ ఆ ప్రకటనలో కలదు.

బీర్ హాకీముపై శత్రువు విశేషబలముతో దాడి గావించుటకు ముందు రోజున, లొంగిపోవుట క్షేమకరమ నియు లొంగిపోకున్న సర్వనాశనము తప్ప గత్యంతరముండదనియు త్రి ముఖ మందజేసెను. ఇంతకరకు ఇటువంటి త్రి ముఖములు నాలుగందజేయబడెను. ఇది ఐదవది. దీనిని తిరస్కరించి వీరోచితమగురీతిగా యుద్ధముచేసి బ్రిటిషు కాగు సైన తెలిపిన విధముగానిజయమందిరి.

బీర్‌హాకీమును జర్మనులు ముట్టడింపగలుగలేదు. బీర్‌హాకీములోనున్న బ్రిటిషుసైన్యమునకు సప్లయిలు నిలిచిపోకుండ వచ్చుచున్నవి.

శత్రుసప్లయిశకటములనష్టము

రాయిటరు ప్రత్యేకవిలేఖరి వృత్తాంతము:—

"లిబియాలో ఇప్పటియుద్ధము ప్రారంభమై 14 రోజులైనది. ఈ 14 రోజులలో ప్రతిరోజును బ్రిటిషువిమానములు చెలరేగి బాంబులువేసి శత్రుసప్లయిలు కొనిపోవు పడ్డుబండ్లను, సాయుధ మోటారుశకటములను సుమారు వెయ్యింటికిపైగా నాశనము చేసెను. 47 శత్రువిమానములను కూల్చెను. శత్రుసైనికులను వందలకొలది హతము చేసెను. సోమవారంనాడు బ్రిటిషు వైమానికుల బాంబులపరంపరలకు అనేకటాంకులు విరిగిపడి నేల పాటలపాలైనది. బీర్‌హాకీమువద్దనూ, సైనాచికరంగమునూ, బ్రిటిషు ఆమెరికను బాంబరు ఫైటరు విమాన సముదాయములు శత్రుసప్లయి మోటారు శకటములను ధ్వంసముచేయుచు సాయుధమోటారు శకటముల గుంపులను చెదరగొట్టుచు వీరవిహార మొనరించెను.

చాలా క్రిందకుదిగి గురిచూచి బాంబులు వేయవలెనని బ్రిటిషు వైమానికులకు ఉత్తర్వులు చేయుటవల్ల ఆ ప్రకారముగా చేయవలసిన యెక్కువ విమానములు నష్టమగుటలో ఆశ్చర్యములేదు. కాబట్టి బ్రిటిషు విమాననష్టము హెచ్చుగా నుండుట సహజమే.

బ్రిటిష్ విమానదాడులు

బ్రిటిషు విమానదళ ప్రకటన:—

"సోమవారంనాడు బీర్‌హాకీమువద్ద శత్రుసప్లయి మోటారుశకటములను బ్రిటిషు విమానములు ముఖ్య లక్ష్యముగా పెట్టుకొని ఛిధ్రత్వము గావించెను. శత్రుఫిరంగుల పంక్తులు గూడ బాంబుల మన్నలకు పాత్రములైనవి.

సైట్సు బ్రిడ్జి ప్రాంతములోను, ఇతరచోట్ల జరిగినది.

బాల్స్ విమానాశ్రయము బ్రిటిషు విమానదాడులకు గురియయ్యెను.

విమానపోరాటములలో 4 శత్రువిమానములు నేలకూలినవి. మరి కొన్ని పూర్తిగా పాడైనవి."

ఇటాలియనులకు యుద్ధాసక్తి లేదు

పారిస్ డివిజనుకు సంబంధించిన ఇటాలియను సైనికులను సైనికాధికారులను బ్రిటిషుసేనల సమీపమునున్న ప్రదేశములో నుంచిరి. వీరు బ్రిటిషువారి పురోగమనమును ఆటంకపరచుటకుగాను మందు గనులను నాటుచుండిరి. ఫిరంగులను కొనితెచ్చి అమర్చుచుండిరి. ఈ సంగతి తెలిసికొని బ్రిటిషుసైన్యము ఆకస్మికముగా దాడివెడలి చుట్టుముట్టి ఇటాలియనులను పైకుచేసెను. ఇటాలియను సైనికాధికారులు మాత్రము బందీకృతులైనందుకు ఆగ్రహపూరితులైనట్లు కనుపించిరి. కాని ఇటాలియను సైనికుల ముఖములలో ఏమాత్రము విచారమును గోచరముకాలేదు.

బ్రిటిషు సామ్రాజ్యమున సివిలియను జననష్టము

లండను, జూన్ 9:—

బ్రిటిషు సామ్రాజ్యంలో 3-9-1939 నుండి 2-9-1941 వరకు రెండు యుద్ధ సంవత్సరములలో 43675 మంది సివిలియనులు హతులైరి, గాయపడి ఆస్పత్రిలో 50846 మంది ఉంచబడిరి. ఈ లెక్కలను ఇవాళ కామన్సు సభలో ఉపప్రధాని ఆట్లీగారు తెలిపిరి. సముద్రంలో నష్టమైన వర్తక నౌకలు, సివిలియనులసంఖ్య ఇందులో చేరలేదు.

చైనాకు ఇంగ్లాండు అమెరికాల సహాయము

సరియైన తరుణంలో ప్రోత్సాహకరంగా ఉన్నది

విషవాయువులను జపానువారు 800 పర్యాయములు ప్రయోగించిరి

ఢిల్లీ, జూను 9:—

చుంకింగులో చైనాప్రభుత్వ కార్యవర్గ సభ్యుడును రాజకీయ వ్యవహారశాఖా డైరెక్టరును అగు డా॥ టి. యఫ్. కియాంగుగారు విదేశీయ పత్రికాప్రతినిధులతో ఇట్లు చెప్పిరి. చైనాయొక్క విజ్ఞప్తిని అనుసరించి అమెరికాయునూ, ఇంగ్లాండునూ చైనాకు సకాలంలో చేసినసహాయం చాలాప్రోత్సాహకరంగా ఉన్నది. చైనాలో జరుగుచున్న యుద్ధప్రాముఖ్యమును మిత్రమండలి రాజ్యాలవారు సరిగా గమనించవలసియున్నది. జపానువారు అనేక దూరదేశాలను ఆక్రమించియుండుటవల్ల వారినౌకాదళము చాలా ప్రాంతములలో విస్తరింపవలసినదైయున్నది. అందువల్ల తగినంత నౌకాదళమును జపానువారు సమకూర్చుకొనజాలని స్థితిలో ఉన్నారు.

ఇటీవల ఆస్ట్రేలియా చెంత కోరలుసముద్రములో జరిగిన నౌకాయుద్ధములోను, పసిఫిక్ మహాసముద్రము మధ్యనున్న మిడ్వేదీవివద్ద జరిగిన నౌకా యుద్ధములోను జపానువారికి చాలా నౌకాదళము నష్టమయినది తనౌకాదళమును ఇంత విపరీతంగా గోల్పోయిన జపాను మరొక పెద్ద నౌకాయుద్ధమును సాగింపగల స్థితిలోలేదు. కనుక, నానాటికి వృద్ధిచెందుచున్నట్టి అమెరికావారి నౌకాదళమునకును, విమానదళమునకునూ మున్ముందు జపానువారు జవాబుచెప్పి ఎదిరించగలగుట అసంభవము. ప్రస్తుతం మెట్టమీద జరిగే పోరాటంలో మాత్రం జపానుసేనలకు విజయము కలిగినది. రష్యాసరిహద్దులవద్ద మంచూరియాలో ఉంచబడిన జపానుసేనలను కూడా ఇతర యుద్ధరంగములకు జపానువారు పంపవచ్చును.

చైనాలోని సైనికబలము అంతకంతకు వృద్ధియైనకొలదీ, రష్యాపై జపాను దండెత్తుటకు అవకాశములు లేకుండాపోవును. చైనాసేనలు జపానుసేనలపై ఎదురు దండయాత్రను సాగించు చుండవలెననియే మిత్రమండలి రాజ్యాలవారు కోరుచున్నారు. కాబట్టి రష్యాలోని యుద్ధమునూ, చైనాలోని యుద్ధమునూ ఏకైక ప్రబల శత్రువును అరికట్టునటువంటివై యున్నవి.

అమెరికాతో చైనావ్రాసికొన్న అరువుకవులు ఒడంబడిక

గతవారం అమెరికాలోని చైనా రాయబారియగు డా॥ టి. వి. సూంగుగారు అమెరికాతో చైనా వ్రాసికొన్న అరువుకవులు ఒడంబడికపై సంతకములు చేసియుండెను. యీ ఒడంబడిక మరతులు ప్రకటింపబడెను. యీ ఒడంబడిక చైనాజాతికి యెక్కువ ఉత్సాహజనకముగా నున్నది. ప్రపంచమున కంతకును ఆర్థికస్వాతంత్ర్యమును సంపాదించవలెనని అమెరికా ప్రభుత్వ విదేశాంగమంత్రియగు కార్డెలు హుల్లుగారు కృతనిశ్చయులైయున్నారు. అది చాలా ఉత్తమాశయము. యీ ఆశయమును సాధించుటలో చైనా కూడా వారికి తప్పక తోడ్పడగలదు.

జపానువారు విషవాయువులను ప్రయోగించుట

విషవాయువులను జపానువారు ప్రయోగించుచున్నారు. అట్టిపని కూడదని హెచ్చరించుచు జపానువారిని మందలించుచు, అమెరికా ప్రెసిడెంటగు రూజువెల్టుగారు స్పష్టంగా ఒకప్రకటనచేసిరి. జపానువారు యీ హెచ్చరికను గమనించెదరు గాక, గత 5 సంవత్సరములు జరిగిన చైనా యుద్ధములో 800 సందర్భములలో జపానువారు విషవాయువులను ప్రయోగించి యుండిరి. విషవాయువులను ప్రయోగించవలసినదని జపాను సైనికులకు జపాను అధికారులు ఇచ్చిన ఆజ్ఞాపన పత్రములు కూడా, చైనావారిచే యుద్ధఖైదీలుగా పట్టుకోబడిన జపాను సైనికులపద్ద దొరికినవి. జపానువారు పేల్చిన విషవాయు గోళములు కొన్ని పేలలేదు. పేలకుండా పడియున్న ఫిరంగిగుండ్లు కొన్ని పరిశోధింపబడెను. వానిలో విషవాయువు కన్పించెను. చైనాలోని వైద్య శాఖాధికారులను, యితర విదేశీయ వైద్యాధికారులను ఈవిషవాయు గోళములను పరిశోధించియుండిరి. కనుకరూజువెల్టుగారు మందలించిన పిమ్మట కూడా జపానువారింకను విషవాయు ప్రయోగములను చేసే యెడల అందుకు ఫలితములను జపానువారు అనుభవించగలరు.

గత అక్టోబరు మాసంలో ఇచాంగు యుద్ధరంగమందు ఘోరమైన అవనూసె వాయువుకూడా జపానువారుప్రయోగించారు

విషవాయు ప్రయోగములవల్ల జబ్బుస్థితిలోనున్న చైనా సైనికులనుకూడా చైనా వైద్యులును విదేశీయ డాక్టరులును పరీక్షించి మానిరి.

మున్ముందు చాలావిష మదశ రానున్నది

మున్ముందు రానున్న మాసాలు చైనాకు చాలా గడ్డుమాసాలు. అది విషమశాలము.

దక్షిణాఫ్రికా తూర్పు కోస్తాలో మూడు నావల ముంపు

కేపుటవున్, జూన్ 9:—

దక్షిణాఫ్రికా తూర్పుకోస్తా పక్క సముద్రములో మూడు వర్తకనావలు నష్టమైనట్లు సైమన్సు టవునులోని నౌకాధికారులు ప్రకటించిరి.

లండనునోటు:— మొజాంబిక్ ఛానెలులో మూడు నావలు ముంచబడినవని నిన్న (సోమవారం) రాత్రి రోము రేడియో తెలిపినది.

శ్రీ శారదా నికేతనం, గుంటూరు.

శ్రీ శారదా నికేతనముయొక్క బిలిథశాఖలు, యెండాశాలవు పెలతలు ముగిసినతర్వాత తిరిగి 1-7-42 తేదీన ప్రారంభింపబడును. ఓరియంటల్ శాఖాశాలయందు హిందీ, బిద్వాన్ తరగతులును పరిశ్రామికశాఖయందు గాన పాఠశాలయును యథాప్రకారముగ, పనులు ప్రారంభింపబడును వార్షిక విధాన వేసవి పాఠశాల 1-6-42 తేద

స్థానిక వార్తలు

మద్రాసు హైకోర్టు

మద్రాసు, జూన్ 10:—

కోయంబత్తూరునుంచి మద్రాసు హైకోర్టు కొన్ని సెక్షన్లు మాంబళం తిరిగివచ్చినవనీ అని ఇవాళనుంచి అక్కడ పనిచేయుననీ 24 వ తేదీన హైకోర్టు తెరచునాటికి మిగిలిన సెక్షన్లుగూడా రాగలవనీ తెలస్తోంది.

సిటీసివిల్ కోర్టు

వేసంగి సెలవుల అనంతరం సిటీసివిల్ కోర్టు మాంబళంలో వెంకట్రామయ్యరు వీధి నెం 3 గృహంలో తెరవబడుతుంది.

తంతుల ఆలస్యం

బొంబాయి, లాహోరు, న్యూఢిల్లి, ఆగ్రా, మద్రాసు, దిమాపూర్, అల్బుగర్, రాంచి, ఈ ప్రాంతాలకు పోయే తంతులు చాలా ఆలస్యంగా చేరుచున్నవి.

శ్రీ రాజగోపాలాచారి ప్రచారాన్ని ఆపాలి

మద్రాసు, జూన్ 9:—

శ్రీ టి. జి. లక్ష్మణస్వామి మొదల్యారు అధ్యక్షతను సి. ఆర్. దాస్ యువజన సంఘంవారు సమావేశమై శ్రీ రాజగోపాలాచారి ప్రచారాన్ని ఆపుతూ తమిళ కాంగ్రెసువారు, అ. భా. కాంగ్రెసు వారు ఉత్తర్వు లివ్వాలన్నారు.

కార్పొరేషను ఉపాధ్యాయులు

200 మందికి నోటీసులు

మద్రాసు, జూన్ 8:—

200 మంది కార్పొరేషను టీచర్లకు పుద్యోగములు తీసివేయుటకు కార్పొరేషను అధికారులు ఒక నెల నోటీసునిచ్చిరి. పాఠశాలలలో తగినంతమంది బాలురు బాలికలు వచ్చినచో పరీక్షిచ్చిన నోటీసులు రద్దుచే యుగలరట. కార్పొరేషనువారు 142 పాఠశాలల్లో 15,00 ఉపాధ్యాయులను పోషిస్తున్నారు. ఈనోటీసుల మూలంగా కొందరు ఉపాధ్యాయులు ఉపాధ్యాయినులు 6 గురు హెడ్ న్యూస్టర్లు హెడ్ మిస్ట్రెస్‌లు ఉద్యోగముల గోల్పోవుదురు.

జూన్ 6 వ తేదీన 30 ముస్లిం స్కూళ్లు తెరువబడెను. అందు హాజరుపట్టి ప్రోత్సాహకరంగాలేదు.

మిగిలిన బళ్లు జూన్ 15 తేదీ తెరుస్తారు. ప్రభుత్వంవారి సమాధానానికి కార్పొరేషనువా రెదురుచూస్తున్నారు. ఈనెలలో 3 వ వారంలో జరిగే కార్పొరేషను మీటింగులో ఇది చర్చింపబడుతుందనుకుంటున్నారు.

దేశీయవైద్యులు: రిజిష్టర్డు ప్రాక్టిషనర్లు

వ్యత్యాసము గమనింపవలెను

మద్రాసు, జూన్ 8:—

ప్రభుత్వప్రకటన:—

దేశీయవైద్యులను కొన్ని మరతులకు లోబడి రిజిష్టరు చేయించవలసినదిగ సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారికి 1933 ఫిబ్రవరిలో ఉత్తర్వులివ్వబడెను. 1936 లో వారు 'రిజిష్టర్డు ప్రాక్టిషనర్సు ఆఫ్ ఇండియన్ మెడిసిన్'గ పిలుచుకొనవచ్చునని తెలుపబడెను. 1914 మద్రాసు మెడికల్ రిజిస్ట్రేషను యాక్టుక్రింద ఆధునిక వైద్యమునందు అర్హతను సంపాదించినవారు, "రిజిష్టర్డు ప్రాక్టిషనర్లు"గ ప్రకటించబడిరి. ఈ రెంటికి వ్యత్యాసమున్నగూర్చి ప్రజలలో కలవరమున్నదని ప్రభుత్వము కనిపెట్టిరి. కొందరు రిజిష్టరు చేయించుకొన్నవారుకొందరు 'రిజిష్టర్డుప్రాక్టిషనరు'అని వ్యవహరించుకొనుచుండుటవల్ల ఈ కలవరము మరింత హెచ్చగలదు.

ఆధునికవైద్యుల నిమిత్తము ఏర్పరచిన మాటలను దేశీయవైద్యు లుపయోగించుట అవసరము. దేశీయవైద్యమునకు సంబంధించినవారికి 'రిజిష్టరు' 'రిజిష్టర్డు ప్రాక్టిషనరు' అనుపదములు ప్రభుత్వమువారు ఉపయోగించరు. వాటిస్థానే "ఎలెక్టరల్ రోల్ ఫర్ దీ సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇండియన్ మెడిసిన్" అనునవి వాడబడును.

ఈ విషయమై ఒక నిర్ణయమునకు వచ్చుటలోపున దీనికి సంబంధించినవారి అభిప్రాయములను, ఆక్షేపణలను ప్రభుత్వము తెలుసుకొనగోరుటవల్ల అట్టివారు జులై మొదటితేదీలోపున పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటు సెక్రటరీకి వ్రాసుకొనవచ్చును.

ప్రకాశంగారి కార్యక్రమం

కొవ్వూరు, జూన్ 9:—

శ్రీ సత్తిరాజు రామమూర్తి గారిట్లు వ్రాయుచున్నారు.— శ్రీ ప్రకాశంపంతులు గారు 10 తేది ఉదయం మద్రాసులో బయలుదేరి 11 తేది జోగన్నపాలెం, సాయంత్రం ఏలూరు, 12 ఉదయం కొవ్వూరు, సాయంత్రం నిడదవోలు, తణుకు, రాత్రి కేలంగి, 13 ఉదయం పిప్పర, కేశవరం, సాయంత్రం భీమవరం, 14 ఉదయం పాలకొల్లు, సాయంత్రం నరసాపురం, 15 ఉదయం ఆమలాపురం చేరుతారు. అన్ని చోట్ల కాంగ్రెసు వర్కర్లు, అభిమానులు సభలకు హాజరు కావాలని కోరుచున్నాను.

గవర్నరు యుద్ధనిధి

చెన్నపురి, జూన్ 9:—

ఇంతవరకు గవర్నరు యుద్ధనిధికి రూ. 2,16,933-13-2 వరకు చేరినది.

పుణ్యాము! పురుషార్థము

గోభూమి అయిన మన దేశంలో దుంపనేతులు, డబ్బాపాల వాడుక ఎక్కువై పశుగణం క్షీణించి పోతోంది. పరిశుభ్రము, రుచికరమై పెన్నకాచిన నేతితో, భోజన, ఫలహారాలను సేవించి మీ ఆరోగ్యంతోపాటు, పశుగణశ్రేయం కూడా కాపాడండి.

శ్రీ కృష్ణా లన్చ్‌హోమ్,

మెయిన్ బజారు, ఏలూరు.

బ్రాంచి:—భోజన, ఫలహారశాల,

స్టేషన్‌రోడ్డు, పవరుపేట.

విషపు

బాణములు → → →

పుకార్ల విషయంలో జాగ్రత్త.

నీ మనస్సును చెడగొట్టి ఒక దృఢనిశ్చయమునకు

నిన్ను రాకుండ చేయుచు నీవు అజ్ఞానముగా ప్రవర్తించేందులకుగాను

శత్రువులచే పంపబడిన వార్తలే

విష పుబాణములు.

పుకారులను నమ్మకుడు

సి. ఆర్.—ఇ. వి. ఆర్. సంభాషణలు

'స్నేహపురస్సరమే గాని వేరువిశేషం లేదు'

మద్రాసు సభలో శ్రీ రాజగోపాలాచారి ప్రసంగం

చెన్నపురి, జూన్ 10:—

శ్రీ సి. రాజగోపాలాచారి నిన్న సాయంత్రము పెరంబూరులో ఎం. ఎస్. ఎం. రైల్వే వర్కర్ల సభలో మాట్లాడారు. శ్రీ ఆర్. సప్పస్వామి అధ్యక్షత వహిస్తూ కొద్దిమంది రాజగోపాలాచారిగారితో ఏకీభవించుటము లేదని అనగా 100కి 90మంది ఏకీభవించుటం లేదని కొందరు కేకలేశారు. పాకిస్థాన్ ప్రశ్నకోసం ఆయన చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మవద్దని ఫుట్టుపర్కిల్లో కాంగ్రెసు సంఘంవారు సభకు పూర్వం కరపత్రాలు పంచిపెట్టారు.

సి. ఆర్. ప్రసంగం

శ్రీ రాజగోపాలాచారిగారు గంటపైగా అరవంలో మాట్లాడుతూ తాము అధికారంలో ఉన్నప్పుడు కార్మికులన్న తమశ్రద్ధ లేదనే అపోహ ఉన్నదనీ, కార్మిక సమస్య ఎత్తుకుంటే ఆద్యంతమూ పరిష్కరించటం తమ సంకల్పంగాని స్వల్ప స్వల్పంగా సౌకర్యాలు చెయ్యటం తమకిష్టంలేకపోయిందనీ, చెయ్యదలచుకొనే టప్పటికి రాజీనామా ఇచ్చివచ్చెయ్యాల్సిందనీ చెప్పారు. తాము కథలు చెప్పి ఎవళ్ళను మభ్యపెట్టదలచుకోలేదని భారత దాస్యచరిత్ర అనే సత్యమైన కథను తాము చెపుతామన్నారు. దాస్యవిమోచన కిప్పుడు జాతీయ ప్రభుత్వం అవసరమనీ అప్పుడే శత్రువు నెదుర్కోలేమనీ, అందుకు కాంగ్రెసు-లీగుసమాధానం అవసరమని అందుకు పాకిస్థాన్ హక్కు త్రుంచాలెననీ, వాళ్లు విడిపోవడం తమ వల్లకాదని, కాదు కూడదంటే అడ్డలేమనీ చెప్పారు.

ఇ. వి. ఆర్. తో సంభాషణ

ఒకసభ్యుడు రామస్వామి నాయకర్‌తో మాట్లాడుతూ తమ చిరకాలమిత్రుడనీ రాజకీయాభిప్రాయాలు ఏకము గానంతమాత్రాన వ్యక్తిగతసంబంధాలకు ఆక్షేపణ ఉండరాదనీ ఇరువురిలో పుత్రవియోగ మేదనీ, తామిద్దరు కలుసుకున్నప్పుడు ఆయన ఆయనవైపుకు ఆయనను తమవైపుకు తిప్పుకోవటానికి ప్రయత్నిస్తూనే ఉంటామనీ ఇందులో అపరాధమేమీలేదనీ చెప్పారు. కొందరు కొన్నిప్రశ్నలడుగగ తమ ఉపన్యాసంలోనే సమాధానం ఉన్నదని చెప్పారు

మద్రాసు వాలంటీర్లకు ఆణే అభివందనాలు

మదరాసు, జూన్ 9:—

మద్రాసు ఆంధ్ర కాంగ్రెసుశాంతి సేనాదళ స్వచ్ఛందసేవకులకు శ్రీ ఆర్. ఆర్. దళవాయిద్వారా గౌ॥ ఎం. ఎస్. ఆణేగారభివందనాలు అందజేశారు. 'బర్మారక్షణార్థులకు ఏకమనస్కతతో సేవజెయ్యటమే వాలంటీరు తమ లక్ష్యంగా ఉంచుకోవలెననీ వాలంటీర్లకు అధికారులకు సన్నిహిత సహకారముండునని ఆశించుచున్నామనీ, రక్షణార్థులకు మద్రాసు వాలంటీర్లు గావించుచున్న సేవ ప్రశంసనీయమని వ్రాశారు.

బందరు హిందూ హైస్కూలు ప్రమోషన్ల రద్దు

బందరు, జూన్ 9:—

విద్యాశాఖాధికారి స్థానిక హిందూ హైస్కూలు ప్రమోషన్ల రద్దుచేసిన సంగతి నిన్నటి మా పత్రికలో ప్రచురించితిమి. దానిపై లోగడచేసిన ప్రమోషన్లను, ఆ మేరకు చదలసినదిగను, డిటెయిన్ అయిన విద్యార్థులకు పరీక్షలు జరుపుటకు అనుమతి నివ్వవలసినదిగను డైరక్టరు స్కూలు అధికారులు కోరిరి. జిల్లా విద్యాశాఖాధికారి సిఫారసును పంపెను.

విశాఖపట్టణ ప్రేమసమాజం-రక్షణార్థులకుభోజనసౌకర్యాలు

విశాఖపట్టణం, జూన్ 6:—

1942 ఫిబ్రవరినుండి రంగూనునుండి అన్ని బండ్లలోవచ్చు రక్షణార్థులకు వాల్తేరురైల్వే ప్లాటుఫారంపైని శ్రీ ముద్ది పట్టాభిరామరెడ్డి (మ్యూనిసిపల్ చైరుమన్)గారి యాజమాన్యమున నిరంతరము భోజన సౌకర్యములను స్థానికప్రేమసమాజంవారు జరుపుచున్నారు. ఈ యుద్యమమునకు విజయనగరం రైల్వే అధికారులన్నా, పెద్దవర్తకులన్నా, ఇతరులన్నా, విజయనగరం మ్యూనిసిపల్ చైరుమన్ (డాక్టరు సుందరరావు నాయుడు) గారున్నూ, పి. యల్. యన్. రాజుగారున్నూ, ఇంకా అనేకమంది పలుకుబడి గలిగినవారు సహాయపడుచున్నారు. (ఉ. వి.)

మదరాసు రేడియో

గురువారం, జూను 11

కార్యక్రమ వివరాలు

(211, 41.27, 60.98 మీటర్లు.)

వార్తలు

అరవంలో వార్తలు. ఉద. 7-20 గం. మధ్యా. 2-0 గం. సాయం. 6-35 గం. రాత్రి. 8-25 గం. తెలుగులో వార్తలు ఉద. 7-30 గం మధ్యా. 2-5 గం, సాయం. 6-25 గం. రాత్రి. 8-20 గం. ఆంగ్లమున వార్తలు. ఉదయం. 8-0 గం. మధ్యా. 1-30 సాయం. 6-0 గం. రాత్రి. 9-20 గం. వాణిజ్య వార్తలు. 6-15 గం. బడులుదాడి. 6-10 గం. బి. బి. సి. కార్యక్రమం. రాత్రి. 9-30 గం. తండి 10-0 గం. మళయాళం వార్తలు. సాయం. 5-45 గం. కన్నడమున వార్తలు. సాయం. 5-52 గం. స్థానిక వార్తలు. రాత్రి. 9-15 గం.

సంగీతం

టి. అమృతవల్లి (గాత్రం) మధ్యా. 1-0 సాయం. 4-0 గం. కోటా రామకృష్ణయ్య (ఫిడేలు) మధ్యా. 2-30 గం. సా. 5-0 గం. జంత్ర సమ్మేళనం. సాయం. 6-45 గం. సుందరితంపి (గాత్రం) రాత్రి. 7-30 గం. రాత్రి. 9-30 గం. టి. కే. రంగాచారి (గాత్రం), టి. గురురాజప్ప (ఫిడేలు), టి. ఏ. మీనాక్షిసుందరం (మృదంగం), హరిహరశర్మ (మోర్సింగు)రాత్రి. 7-45 గం నుండి 9-15 వరకు. (తిరువిశాపల్లిలో వలె)

ప్రసంగాలు

తెలుగులో ప్రపంచవార్తల విమర్శ రాత్రి. 7-0 గం. తమిళవార్తాలేఖ బి. బి. సి. ప్రసారం. రాత్రి. 7-15 గం. గ్రామీయాలకై ప్రసారం (తెలుగు) సాయం. 6-35 గం.

గ్రామఫోను రికార్డులు

ఉద. 7-0 గం; 7-40 గం; 8-10 గం; మధ్యా. 1-35 గం; 2-10 గం; సాయం. 5-45 గం; 6-20 గం

విదేశధరలు

లండను వెండి బంగారు

లండను, జూన్ 9:—

	కడపటి ధర	నేటిధర
వెండి-హాజరు	23-1/2	23-1/2
నాయిదా	23-1/2	23-1/2
టాన్సుబార్ బంగారు పౌ.	8-8-0	8-8-0

లండను స్టాక్‌మారకము

లండను, జూన్ 9:—

	కడపటిధర	నేటిధర
రూపాయిపత్రములు 3½% పౌ	62/-	62/-
కాన్‌సోల్సు 2½%	82 7/16	82-1/2
కన్వర్షనులోను 3½	107-1/4	107-5/16
రుద్ధపత్రములు 3½	105-1/16	105-1/8
పంచీసులోన్ 4%	115/-	115-1/8
రిట్రెంచ్‌మెంటు 4%	114-3/8	114-1/2
వార్ఫర్డు బ్యా॥ ఐ. ఎ. & సి,	7-1/16	7-1/4
ఈస్టరను బ్యాంకు పౌ	4-1/4	4-1/4
హాంగ్ కాంగ్ ప్యాంగే బ్యాంకు	59/-	60/-
నేషనల్ బ్యాంకు ఆఫ్ ఇండియా	29¾	29¾

లండను మారకము

లండను, జూన్ 9:—

తంతెమీద	కడపటిధర	నేటిధర
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
,,	4.08½	4.08½
,, మాడ్రిడ్	40.5	40.5
,, మాంట్రీల్	4.43/4.47	4.43/4.47
,, బరన్	17.3/17.4	17.3/17.4
,, బొంబాయి(కొ)	1/5-31/32	1/5-31/32
,, బొంబాయి (వి)	1/6-1/32	1/6-1/32

న్యూయార్కు- దూది

న్యూయార్కు, జూన్ 9 —

	శనివారము క్లోజింగు	సోమవారము క్లోజింగు
జూలై	17.59/17.59	17.99/18.00
అక్టోబరు	17.90/17.94	18.26/18.28
డిసంబరు	18.03/18.05	18.41/18.42
జనవరి	18.10/18.10	18.48/18.48
మార్చి	18.20/18.20	18.59/18.59
మే	18.30/18.30	18.70/18.70
మధ్యరకము హాజరు	19.18	19.56
July (Highest)	18.00 at	15.00
,, (Lowest)	17.58 at	10.00

న్యూయార్కు- మారకం

న్యూయార్కు, జూన్ 9:—

	వెనుకటి ముగింపు	నేటి ముగింపు
టి. టి. న్యూయార్కు	లండనుమీద	
	4.03¾	4.03¾

మదరాసు ధరలు

వేరుసెనగ

చెన్నపురి, జూన్ 10:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)	
మెషికొప్పు ఆఫీసురకం	36 8-0
వేరుసెనగనూనె(ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) వెల చెక్కురకం	83-8-0 84-0-0
ఎక్సెల్లర్	88-0-0
టేంకాయనూనె 38 పౌనులుగల డబ్బా 1-కి	12-4-9
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం	115-0-0

స్వదేశీ మిల్లునూలు

మద్రాసు, జూన్ 10:—

జపాను పట్టువలె కనబడునూలు (5 పౌనుల కట్ట	రు. అ. పై.
64/2 నిప్పాన్ చలవరకం	17-0-0
64/2 కనుక చలవరకం	18-8-0
84/2 నిప్పాన్ చలవరకం	—
జపాను రయాన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట)	150 (ఏ)
పూజి 30-0-0 (150 నెం. 1)	జోతి 32-8-0
జపాను రెయాన్ నూలు (డెబుల్సు)	
మధురమిల్లు నూలు 20 నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	9-4-0
40 నెం. (5 పౌ॥కట్ట) బూడిదరంగు	17-0-0
0 నెం (5 పౌనులు) బూడిదరంగు	10-8-0
50 నెం (5 పౌనులు)	12-12-0
(కోయంబత్తూరు మిల్లునూలు)	
మదరాసు ధరలు	
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	9-8-0
10 నెం రంగనదిలాస్ (10 పౌ)	13-10-6
10 నెం కామధేను (10 పౌ)	13-11-0
30 నెం పయనీరు (5 పౌ)	10-8-0
40 నెం. పయనీరు (5 పౌనులు)	13-12-0
00 నెం. పయనీరు ,,	17-4-0
,, ఇతరరకాలు ,,	14-12-0
8 నెం (10 పౌ)	11-4-0
30 నెం ,,	11-6-0
32 నెం ,,	12-0-0

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూన్ 10:—12-30 గం॥

పరను 1-కి (టోకుధర)	37-0-0
పరను 1 కి (చిల్లరధర)	37-2-0
మింటుబార్ గోల్డు తు॥ 1-కి (రెడి)	48-4-0
గోల్డుమూసా తులము 1-కి	47-12-0
సీమ వెండి తులము 100-కి (రెడి)	81-0-0
వెండి ,, ,, (వాయి)	77-12-0
వెండి తులం 1-కి	0-13-6

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, జూన్ 9:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపువేళకు ధరలీ క్రిందివిధముగా ఉన్నవి:—

	రూ. అ. పై
బ్రోచ్ (జూలై-ఆగస్టు)	193-0-0
ఉమ్రా (జూలై)	169-8-0
బెంగాల్ (జూలై)	162-0-0
బ్రోచ్ అత్యధికధర (జూలై-ఆగస్టు)	195-4-0
,, అత్యల్పధర (జూలై-ఆగస్టు)	191-8-0

దూదిధర నిలుకడతో ప్రారంభమై తిరుగాత మందగించి ముగింపువేళకు నిలుకడతో నుండెను.

బొంబాయి పంటలు

బొంబాయి, జూన్ 9:—

ఆవిసెగింజలు	(సెప్టెం)	రూ 7-13-0
వేరుసెనగలు	(ఆగస్టు)	రూ 56-3-0

(ఆ. ప్రె)

"అబలా-కల్పమ్" స్త్రీలవ్యాధులకు అత్యుత్తమమైన ఔషధము

ఎటువంటి దీర్ఘమయిన ముట్టుకుట్టును: కుసుమవ్యాధులను నివారిస్తుంది. ముట్టుకుట్టు నొప్పులకు, గుహ్యాంగములో అప్పుడప్పుడు వచ్చేనొప్పులకు, నడుములలో నొప్పులకు, తలదిమ్ములకు, ఇంకా స్త్రీలు బయటవున్నప్పుడు కలిగే అన్నివ్యాధులకున్నూ దివ్యౌషధము. గర్భస్రావములు కలగకుండా చేస్తుంది. కుసుమవ్యాధిని, నిస్సత్తువనూ, అతిగా బయటఉండడాన్నీ, నీళ్లాడిన తరువాత వచ్చే దౌర్బల్యాన్ని పోగొడుతుంది. వెల:—12 ఔన్సుల సీసా రు. 2—8—0.

బల్లారి యేజంటు: పుల్లపంత్ రామచంద్రయ్యగారు, జుమ్మామసీదు వీధి.

మద్రాసు ఆయుర్వేదిక్ ఫార్మసీ, లిమిటెడ్. పో. బా. 151, యెస్‌ప్లనేడ్, మద్రాసు.

త్రాగి ఆనందింపుడు

టోష్ టీ

ఇండియాలో శ్రేష్ఠమైన టీ

ఎ. టోష్ అండ్ సన్సు,

కలకత్తా అండ్ రంగూన్.

జమ్మి వెంకటరమణయ్యగారి

లివర్ క్యూర్

మాత్రమే దీనిని బాగు చేయగలదు!

బిడ్డల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నిశ్చయముగను, సులభముగను, నివారించులలో పేరెన్నికకొందిన దివ్యౌషధము.

అందరి కెమిస్టుల వద్దను దొరకును.

జమ్మి వెంకటరమణయ్య & సన్సు, 1/1, బ్రాడీస్ రోడ్డు, మైలాపూరు, మద్రాసు.

ఇంకను: బొంబాయి, కలకత్తా, లక్నో, బెంగుళూరు, తిరుచునాపల్లి విజయనగరములందు కూడ ఆఫీసులు గలవు.

మెమో:

ఇంకా కొన్ని గ్లాక్సో బిస్కట్లు తీసుకురా—

పిల్లలకు పెద్దలకు సర్వకాల సర్వావస్థలయందు శ్రేష్ఠమైన బిస్కట్లు.

PEEK FREAN

MADE IN ENGLAND Glaxo BISCUITS

× యుద్ధము ముగిసిన తర్వాతనే

ప్రస్తుతము మీకు తెలిసిన పరిస్థితులవలన ప్రత్యామ్నాయంగా ఈ ఇంగ్లీషు బిస్కట్లను ఇండియాకు పంపుటకు వీలు లేకుండ పోయినవి.

ఈ ప్రకటన మీకు పీక్ ఫ్రీన్స్ గ్లాక్సో బిస్కట్లు.....

→ ఇండియాకు తిరిగివచ్చునని మీకు జ్ఞాపకము చేయుటకే.

స్త్రీ లపాలిటి మృత్యుదేవత

కుసుమ వ్యాధి

"కుసుమవ్యాధి" స్త్రీల యౌవనమునకును, అందము, కునుకు ఒక గొప్ప శత్రువు. ఈ వ్యాధిచే వారి జీవితము భగ్నమగును.

ఈ వ్యాధిని పూర్తిగా పోగొట్టుటకు "కుందన్" అను ఔషధమును అక్సిరి దవఖానా (స్త్రీశాఖ, కాలన్ మహాల్ ఢిల్లీ) వారు కనిపెట్టిరి. ఈ మందును ఉపయోగించి వేలకొలది స్త్రీలు సదరు వ్యాధినుండి విముక్తిచెంది, సౌందర్యము యౌవనము, సుఖమును పొందుచున్నారు.

ఒక సీసా వెల రూ. 3—8—0 పాలవార్జీ 0—8—0

AKSIRI DAWAKHANA,

(Ladies Dept.) Kalan mahal, (A. P. M.) P. B. 41, Delhi.

కాంగ్రెసుపై యు. పి. ప్రభుత్వం దాడి

మవులానా అజదుగారి హెచ్చరిక

కలకత్తా, జూన్ 8:—

భారతకాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అబుల్‌కలాం అజదుగారి వాళ్ళ కలకత్తానుంచి వార్తాకు బయలుదేరారు.

సంయుక్తరాష్ట్రాలదొరతనంవారు కొంత కాలమునుంచి కాంగ్రెసువిషయములో అవలంబిస్తూ వున్న కఠినవిధానమును గురించి మౌలానా అజదుగారు ఒక ప్రకటన చేశారు

ప్రభుత్వమువారి కఠినవిధానం

సంయుక్తరాష్ట్రాల దొరతనమువారు యిటీవల కొంతకాలమునుంచి కాంగ్రెసువారి విషయములో కఠినవిధానమును చాలా హెచ్చుగా అవలంబిస్తున్నారు. దొరతనంవారు లోలోపల యేదో గూఢపుఠాణీ చేస్తున్నారనే అభిప్రాయము ప్రజలలో చాలా అధికమవుతూవున్నది. కొన్నిరోజుల క్రితము రఫీఅహమదు కిద్వాయీ గారిని అరెస్టుచేశారు. అటుపిమ్మట రాష్ట్రీయకాంగ్రెసుసంఘం అధ్యక్షుడుపండిత ఎస్. కె. దతుపాలీవాలుగారిని అల్మోరాలోను, మహావీర త్యాగీగారిని ఢెరాడూనులోనుఅరెస్టుచేశారు. మరి పెక్కుమంది కాంగ్రెసు వర్కరులను కూడా అరెస్టుచేశారు. వీరి నందరిని అరెస్టు చేయుటకు తగిన కారణము లేశమైనాకూడా ప్రజలకు కనబడుటలేదు. కిద్వాయీ పాలీవాలుగార్లను జయిళ్లలోనుంచి వదలి 6 నెలలు కూడా పూర్తికాలేదు. మళ్లీ వీరి నిమిత్తము కారాగృహాల ద్వారాలు నిష్కారణము తెరిచారు. వీరిద్దరు దొరతనమువారికి చాలా వుపద్రవము కలుగజేసేవారన్న అభిప్రాయము దొరతనమువారి కుండినయడల వీరిని 6 నెలల క్రితము యెందుకు వదిలారు? ఇప్పుడు మళ్లీ వీరికెందుకు అరెస్టుచేశారు? ఈ 6 నెలల్లోనే వీరు అపాయకరములైన పనులను చేటిసైనా చేశారా?

నిర్మాణ కార్యక్రమం అపాయకరమైనదా ?

ఇప్పుడు దేశమందంతటా అన్ని కాంగ్రెసు సంఘములవారున్నూ నక్క కార్యక్రమమునే దీక్షగా కొనసాగిస్తున్నారు. ప్రతిగ్రామము పట్టణము నగరముకూడా స్వయంపోషకముగానూ స్వయంరక్షకముగానూ వుండవలెను గనక యీ విషయంలో కాంగ్రెసువారందరూ కూడా యిప్పుడు చాలా శ్రద్ధగా పని చేస్తున్నారు ఇది కూడా అపాయకరమైన కార్యక్రమమే అని రాష్ట్రీయ దొరతనము వారి అభిప్రాయమా ?

నేషనలు హెరాల్డు ధరావత్తు

ఇదివరకు నేషనలు హెరాల్డు పత్రికవారు కట్టిన ధరావతు 6000 రూపాయిలను యీ దొరతనమువారు వశపరుచుకున్నారు.

మద్రాసులో 'బ్లాక్-ఔట్'

జూన్ 10-11 తేదీలదు రాత్రి 10 గం॥ ల మొదలుకొని మద్రాసులో బ్లాక్-ఔట్ జరుగుతుంది. బస్లు, కార్లు యథావిధిగా పోవచ్చు.

స్కాటు ఆర్గనైజరు సంచారం

శ్రీ ఎం. రాజగోపాలన్‌గారు 13 వ తేదీన కాకినాడపోయి 26 వ తేదీవరకు రెండు స్కౌటు ట్రెయినింగ్ క్యాంపులను నడిపి 30 వ తేదీకి మద్రాసు చేరెదరు.

జనరల్ పోస్టాఫీసు మార్పు

కథీడ్రల్ ప్రెజంటేషను కాన్వెంటు నుండి జనరల్ పోస్టాఫీసు కమాండర్-ఇన్-చీఫ్ రోడ్డులో పోస్టల్ ఆడిట్ ఆఫీసు భవనాలలోనికి ఆదివారం జూను 14 వ తేదీ నుంచి మార్చబడును. 15 నుండి అక్కడ పని చేయును.

అనంతపురం జిల్లా కలక్టరుగ ఇ. బ్రయాంటు ఐ. సి. ఎస్. గారు ఎం. శేషాద్రిగారి స్థానే నియమింపబడిరి.

ఇప్పుడు మళ్లీ 12000 రూపాయి లు సరావతు కట్టవలెనని వుత్తరువుచేశారు భారతకాంగ్రెసు కార్యాలయమును యీ సమస్యనే పోలీసువారు సోదాచేశారు. నిషేధించబడిన తీర్మానముల నకళ్లనుమాత్ర పీకాకు ండా యితర కాగితములను టైపు రైటింగు యంత్రమును సైక్లోస్టయిలు పెట్టెలు కూడా పోలీసువారు తీసుకొనిపోయి నారు. ఈపనుల వన్నిటిని చెయ్యడంలో దొరతనం వారి నిజమైన వుద్దేశ మేమో కాంగ్రెసువారికి స్పష్టముగా తెలుసుకోవలెను.

కాంగ్రెసువారి కర్తవ్యం

ఇప్పుడు కాంగ్రెసువారి నిశ్చితాభిప్రాయము నాకు బాగా తెలిసేవున్నది ప్రస్తుతస్థితిలో వకపని యేవిధముగానైనా సరే శత్రువులకు సహాయకమవుతుందని మాకు తోచినయడల ఆ పనిని చేసెంతమాత్రం చెయ్యరు. దేశములో కాంగ్రెసువారందరున్నూ కాంగ్రెసుసంఘాల కార్యనిర్వాహకులున్నూ, స్వయంపోషక స్వయంరక్షక కార్యక్రమమునే యెల్లప్పుడు కొనసాగిస్తూ వుండవలెను. కాంగ్రెసువారు యిప్పుడు చేయవలసిన పని యిదివక్కటే, మరివకదారి లేశమేలేదు. రాష్ట్రీయ దొరతనమువారిప్పుడు కాంగ్రెసు పట్ల కఠినవిధానము నవలంబించుటకే నిశ్చయించినయడల పైని తెలుపబడిన రీతిగా కాంగ్రెసువారు కార్యక్రమమును కొనసాగించుటకు వీలుండదు. ఈలోగా జరుగగల కార్యములను బట్టు భావిస్థితి యేర్పడుతుంది. దానివల్ల సహజముగా కలిగే ఫలితములకు దొరతనమువారిప్పుడనలంకిస్తూవున్న వైఖరియే ముఖ్యకారణముగనక ఆ ఫలితముల కన్నిటికీ వారే బాధ్యులవుతారు

(ఆ. ప్రె)

ఫెవ్రు, రోజులు మారుచున్నవి

ఎల్లపుడు, మానవుడు కాలమును సరిచూచుకొనవలసి యుండెడిది. సూర్యుడు ప్రకాశించునంతవరకే సన్-డయల్సు పనిచేసెడివి, గ్లాసులను క్రమముగా త్రిప్పుచుండినంతవరకే అవి పనిచేయుచుండెడివి.

కాని మానవుడు తృప్తిపడలేదు. అతడొక గడియారం తయారుచేసెను: అప్పటినుంచి దశాబ్దముల తరబడిగా మంచి గడియారములు తయారు చేయబడుచుండెడివి. మీరు నేటి శ్రేష్టమైన మోడలును ఫేవర్ లూబాలో కొనగలరు.

FAVRE-LEUBA
AND COMPANY LIMITED
BOMBAY AND CALCUTTA

Buy.. DEFENCE SAVINGS CERTIFICATES

యుద్ధ మంత్రివర్గానికి సర్ రామస్వామి మొదల్యారు

అమెరిమాట ఏమిటి?

(ప్రత్యేక విలేఖరి)

ఢిల్లీ, జూను 8:—

భారతప్రభుత్వ వాణిజ్యసభ్యుడు రామస్వామి మొదల్యారు యుద్ధమంత్రివర్గమునందు భారతప్రతినిధిగ నియమించబడిరి. భారత ప్రభుత్వముపై సర్వవేక్షణాధికారము గల అమెరికా యుద్ధ మంత్రివర్గమునందు స్థానం లేదు. ఆయనకు గూడా యుద్ధమంత్రివర్గంలో ప్రవేశం ఇవ్వవచ్చునేమోనని చర్చిలమంత్రివర్గం ఆలోచించారట. కాని ప్రస్తుతం ట్టి మార్పేమీ అవసరంలేదనుకున్నారట. యితరానుస్వామి మొదల్యారుగారు, భారత ప్రభుత్వమునుండి తన ఉత్తరువులను గైకొని స్వతంత్రముగ వ్యవహరించునా, లేక వైస్రాయి కార్యవర్గంవారిమాట లక్ష్యంచేయక భారతకార్యదర్శి చెప్పినట్లు వినునో చూడవలసియున్నది.

చక్రవర్తి జన్మదినం

చక్రవర్తి యుద్ధపర్యంతం తన జన్మదినోత్సవం జరుపవద్దనటంవల్ల జూన్ 11 వ తేదీన జరుగు సైనిక ప్రదర్శనాలేమీ జరుగవు ఆరోజు సెలవుగూడా ఉండదు. జెండా ఎగురవేస్తారు.

పెట్రోలు పొదుపుగా వాడటం అవసరం అరటకవల్ల అందుకుగాను పడుగలు మొదలైన ఉత్సవాల్లో ప్రత్యేకం బస్సులు నడపటం మొదలైన సౌకర్యాలు ప్రభుత్వం ఆపచెయ్య దలచుకున్నారు.

ఒక సవరణ

జూన్ 8 తేదిన ప్రకటింపబడిన శ్రీ కాశీశ్వర రావుగారి ప్రకటనలో "1937 సంవత్సరంలో అబ్బాటాబాదునం దొక ఒడంబడిక పత్రము" అను మాటలకు బదులుగా "1934 సం॥ రంలో సాదాబాదునం దొక ఒడంబడికపత్రము" అని చదువవలెను.

రష్యా యుద్ధం

(1 వ పేజి తరువాయి)

ఇచ్చట ఒకచోట జర్మను సేన కుడివైపునుండి దాడి చేయలు నట్లు అభినయించెను. ఇది నిజమను కొనరష్యను లచ్చటికి సేనలనన్నిటిని పంపగానే ఆకస్మికంగా ఎడమవైపునుండి గొప్ప సేనలను పంపుట జర్మనుల ఉద్దేశ్యము. రష్యనులు బుద్ధివిశేషముచేత ఈ కపటోపాయము యావత్తు గ్రహించి అన్నివైపులను ఒకేమారుగా యుద్ధముసాగించి శత్రువును అన్నివైపులను ఒకేమారు వెడలగొట్టిరి. సెబాస్టపూలు పట్టణద్వారములలో జర్మను శవములు పట్టపడియున్నవి. శిథిలమైన జర్మనుటాంకులు త్రోవను అడ్డగించుచున్నవి. ఇతడట్టు కలిగినను జర్మనులు నిరుత్సాహులుగాక సెబాస్టపూలు పట్టణమును పట్టుకొనవలై ప్రాణములకు తెగించి పోరాడుచున్నారు. అనుకూలము ఈ పట్టణముపై జర్మనుల ఒత్తిడి ఎక్కువగుచున్నది. నల్లసముద్రములో ఇదిచాలా ముఖ్యమైన రేవు పట్టణము.

జర్మనుల హంగేరియనుల వశమునందున్న రెండు గ్రామములను రష్యనులు స్వాధీనపరచుకొనినట్లు రష్యను రేడియో ఎరిగించెను. 450 మంది జర్మను సైనికులు సైనికాధికారులు మరణించిరి. చాలామంది ఇతరులు గాయపడిరి. 20 జర్మను టాంకులలో 10 నాశనమైనవి.

ఇతర రంగములు

రష్యనుప్రకటనలో ఈక్రింది విశేషములు కలవు:—

"లెనిన్‌గ్రాడురంగములో జర్మనుటాంకుల సహాయముతో చెలరేగిన జర్మనుకాల్బలములను 4 రోజులుగా నిరంతరము పోరు సలిపినతర్వాత రష్యనులు తరిమివేసిరి. 40 జర్మనుటాంకులలో ఇరవై రష్యనుఫిరంగుల గురికి శిథిలమైనవి. రష్యనులు తిరుగుదాడులు ప్రారంభించుటవల్ల యుద్ధ మాగకుండ కొనసాగుచున్నది. 8500 మంది జర్మను సైనికులు సైనికాధికారులు హతులైరి అనేకశత్రుఫిరంగులు రష్యనులవశమయ్యెను.

జర్మను యుద్ధ సామగ్రి విధ్వంసము

మధ్యరంగంలో టాంకులతోను లారీలతోను నిండియున్న జర్మను రైళ్లను గతవారము రష్యను విమానములు బాంబులు వేసి సంపూర్ణముగా ధ్వంసముచేసెను. ఈ విమానములలో 8 మాత్రమే తిరిగిరాలేదు.

ఈ రంగంలో ఒక జర్మను పటాలం మిటీలవల నామరూపములు లేకుండ నాశనమైనది.

కాలినిను రంగములో రష్యను ఆశ్విక దళమునకును టాంకుల సహాయముగల జర్మను కాల్బలమునకును మధ్య జరిగిన తీవ్రమైన పోరాటములో 620 మంది జర్మనులు మృతి పొందిరి.

భారత యుద్ధోత్పత్తి

ఒక సంవత్సరములో దేశము స్వయంసమృద్ధము కాగలదు

రూజువెల్టుకు డా॥ గ్రేడీ నివేదిక

వాషింగ్టను, జూన్ 9: —

భారతదేశమునకు వెళ్లిన అమెరికను పారిశ్రామిక రాయబారవర్గ నాయకుడు డా॥ గ్రేడీగారు తన రాయబార వర్గము వారు సాధించిన పనినిగూర్చి నేడు ప్రెసిడెంటు రూజువెల్టుగారికి నివేదించెను. డా॥ గ్రేడీగారు చెప్పిన విషయములు చాల ఆశాజనకముగా నున్నవి. యుద్ధమునకు కావలసిన అనేక వస్తువులలో భారతదేశము ఒక సంవత్సరములో చాలవరకు స్వయం సమృద్ధమగు నవకాశములు కలవని ఆయన చెప్పెను.

ఇండియా-బర్మా-చీనారంగ ప్రాముఖ్యము

తరువాత, పత్రికాప్రతినిధులతో మాట్లాడుచు డా॥ గ్రేడీగారిట్లు చెప్పిరి:—

రష్యాతరువాత ఇండియా-బర్మా-చీనారంగము అత్యంతప్రాముఖ్యము వహించునదైయున్నది. ఆస్ట్రేలియాకంటెగూడ ఈ రంగము చాల ముఖ్యమైనది.

మా రాయబారవర్గమువారు అనేక సలహాలు గావించిరి.

1 భారతదేశ పరిశ్రమల యభివృద్ధికై యంత్రములను, పరికరములను పంపవలసినదని ఈ దేశమునందలి అధికారులను రాయబారవర్గమువారు కోరిరి.

2. భారతదేశపు పశ్చిమతీరములలో సమ్మిళ్లను తొలగింపవలెనని రాయబారవర్గమువారు కోరిరి.

3. భారతదేశములో ఉత్పత్తి హెచ్చించుటకు ఈ దేశమునందలి ప్రవీణులను పంపవలెనని రాయబారవర్గమువారు కోరిరి.

4. యుద్ధోత్పత్తి నభివృద్ధి చేయుటకు ఇండియా ప్రభుత్వమువారు తమ ప్రభుత్వయంత్రము నెట్లు ఉపయోగింపవలెనో రాయబారవర్గమువారు సూచించిరి.

భారత సైనికులను డా॥ గ్రేడీ గారు ప్రశంసించిరి. భారత సైనికులకు ఆయుధ సామగ్రి అవసరమై యున్నను భారతదేశములో గొప్పసేన తయారగుచున్నదని ఆయన చెప్పెను. ఇండియా ప్రభుత్వమువారు సంపూర్ణముగా తోడ్పడుటచే రాయబారవర్గమువారి కృషి ఫలవంతమయ్యెనని ఆయన చెప్పెను.

ఆంధ్ర దేశంలో సి. ఆర్. సంచారం

సర్ విజయాగారి ప్రకటన

కాశీ, జూను 8:—

ఆంధ్రమహాసభాధ్యక్షుడు శ్రీ విజయనగరము మహారాజకుమార్ సర్ విజయగారు నేడీలాగు వక ప్రకటనచేశారు.

"సి. రాజగోపాలాచారిగారి ప్రచారము కమిళనాడులో పూర్తిఅయింది. వారు మదరాసు ప్రెసిడెన్సీని వదిలిపోయేలోగా యిటుపైని ఆంధ్రదేశములోనే సంచారము చేసేలాగు కనబడుతున్నది. ఆంధ్రదేశీయులందరు యిటుపైని కూడా పాకిస్తానను పూర్తిగా నిరసిస్తూ వుండవలెను. ఇదియొక దారుణమైన వ్యాధియని మన అనుభవమువల్ల మనము బాగా తెలుసుకొనేవున్నాము.

భగవత్ప్రేరణచేత ఆంధ్రదేశములో నేను ఆంధ్రదేశములో సంచారము చేస్తాను. ఆంధ్రులందరుకూడా రాజగోపాలాచారిగారి పాకిస్తానువాదమును సమూలంగా ఆంధ్రదేశమునుంచి తరిమివేశారన్న శుభవార్తను నేను వెళ్లే ప్రతిపట్టణంలోనుకూడా నేను వినగలిగినయడల నా కర్తవ్యధికమయిన సంతృప్తి కలుగుతుంది. ఆంధ్రదేశంలోగాని, వెలుపలగానివున్న ఆంధ్రులలో వక్కరైనా రాజగోపాలాచారిగారితో యేకీభవించినవారున్నారన్న అపఖ్యాతి ఆంధ్రులకు కలుగగూడదు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం

జూన్ 18, 19 తేదీలలో అమలాపురంలో సమావేశం

అమలాపురం, జూన్ 8:—

ఆం. రా. కాం. సంఘ కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారిట్లు వ్రాయుచున్నారు:—

తూర్పు గోదావరిజిల్లా అమలాపురంలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యసంఘం జూన్ 18 వ తేదీనను 19 వ తేదీన రాష్ట్ర కాంగ్రెసు సంఘమును ప్రస్తుత రాజకీయ పరిస్థితుల చర్చించుటకు సమావేశమగును. స్వయంరక్షణ, స్వయంపోషక సమస్యలు, రాజాజీప్రచారము మొదలైన విషయములు చర్చించబడును. సభ్యులందరు తప్పక రా ప్రార్థన. ప్రత్యేకము ఆహ్వానము లంపబడుచున్నవి.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.

ఆసియాకు రాజకీయ స్వాతంత్ర్యం

చీనా విదేశాంగమంత్రి ప్రకటన

కేవలము ముడిపదార్థములు ఉత్పత్తి చేయువారుగా నుండజాలరు

న్యూహేవెను, జూన్ 9:—

ఏల్ విశ్వవిద్యాలయమువారు చీనా విదేశాంగమంత్రి టి. వి. సూంగ్‌గారికి డాక్టరు ఆఫ్‌లాస్ అను గౌరవబిరుదమొసంగిరి. ఈబిరుదు పుచ్చుకొన్న మీదట సూంగ్‌గారిట్లు చెప్పిరి:—

పాశ్చాత్యుల పరుకు లమ్ముడు పోవుటకు మార్కెటుగా ఆసియాఖండమును తలచుచున్నందుకు ఆసియా ప్రజలు విసిగిపోయియున్నారు. కేవలము ముడి పదార్థములు తుత్పత్తి చేయుటకును, రబ్బరు, కంగరము, పెట్రోలు సంగ్రహించుటకు వీళ్లు కావలె ననుచున్నందుకు ఆసియా ప్రజలు విసిగిపోయినారు. ఆసియాకు రాజకీయ స్వాతంత్ర్యము చేకూర్చుట, ఆర్థికముగా న్యాయముకలుగజేయుట చీనా ఆశయములు. రాజకీయ స్వాతంత్ర్యములేనిది ఆర్థిక స్వాతంత్ర్యము కలుగదు. ఆర్థిక స్వాతంత్ర్యము కలుగనిది రాజకీయ స్వాతంత్ర్యముకలుగదు."

శాంతి యేర్పడిన తరువాత ప్రపంచవ్యవహారములను దిద్దుటకు ఒక బలీయమగు నానాజాతిసమితి యుండవలెనని సూంగ్‌గారు చెప్పిరి. ఈ నానాజాతి సమితికి యితర దేశములలోబాటు చీనాగూడ సర్వాధికారము లొసంగ నిష్టపడునని ఆయన చెప్పెను.

రాజమండ్రి ఆంధ్ర వేపసమిల్సు

ప్రభుత్వమువారు తీసుకొనవలెను

భారతప్రభుత్వ వాణిజ్యసభ్యునకు గోదావరి వాణిజ్యసంఘం తంతి

కాకినాడ, జూన్ 9:—

గోదావరి వాణిజ్యసంఘమువారు భారత ప్రభుత్వ వాణిజ్యాంగసభ్యునకు యీ క్రింది విధముగా నేడు తంతి పంపిరి:—

"రాజమండ్రి ఆంధ్ర వేపరు మిల్లులను ప్రభుత్వమువారు స్వాధీనము చేసుకొని ప్రస్తుతము యేర్పడిన కాగితము కరవును తగ్గించుటకు కాగితం ఉత్పత్తి కార్యములను ప్రారంభించవలసినదిగా కాకినాడ గోదావరి వాణిజ్య సంఘమువారు కోరుచున్నారు. (ఒ. వి.)

ప్రపంచ ప్రజలందరికిని స్వాతంత్ర్యము

అమెరికా శాంతి ఆశయములు

అమెరికా సం॥ రా॥ ఉపాధ్యక్షుని ప్రకటన

న్యూయార్కు, జూన్ 9:—

అమెరికా సం॥ రా॥ ఉపాధ్యక్షుడగు వాలెస్‌గారిచ్చట జరిగినవిందులో నుపన్యసించుచు నిట్లు చెప్పెను:—

అమెరికాలో ప్రతిమానవుడుకోరు శాంతి స్వాతంత్ర్యరూపమున నెల్లెడల పరిణమింపవలెను. పశ్చిమార్ధఖండ మంతయు నొక్కటియను భావమిప్పుడు ప్రపంచ వ్యవహారములలో నత్యంతప్రాముఖ్యము వహించుచున్నది. అమెరికా దేశస్థులలో నిట్టి భావ మేర్పడుట కిదియే మొదలు. సామ్రాజ్యతత్త్వముపై నాధారపడని శాంతి వ్యవస్థను అమెరికా నిర్మించుకొను చుండెను. ప్రపంచమునందలి ప్రజలలో 100 కి 90 వంతులు అతురాన్యులం కావలెనని అమెరికా వాంఛించుచున్నది. ప్రపంచమునందలి ప్రతి బిడ్డకు, ప్రతిరోజు ఒకపావుసేరుపాలు లభింపవలెనని అమెరికా కోరుచున్నది. విద్యాభివృద్ధివలన బాధ్యత యేర్పడి ప్రపంచ ప్రజలందరు ప్రజా ప్రతినిధి ప్రభుత్వమునందు పాల్గొనవలెనని అమెరికా ఆశయము. ఇదుకు అమెరికా తోడ్పడును.

బ్రిటిష్ సామ్రాజ్య ప్రశంస

మానవకోటి అభ్యుదయమున కిదివరలో నానేక గొప్పప్రయత్నములు జరుగుచుండెను. ఇందులో బ్రిటిష్ సామ్రాజ్య నిర్మాణ మొకటి. రోమన్ సామ్రాజ్యములోమానవహక్కులను గుర్తించి యుండలేదు. కాని బ్రిటిష్ సామ్రాజ్యములో నట్లుగాదు. ఈసామ్రాజ్యము నందు మానవ హక్కులను బాగుగా గుర్తించుచున్నారు.

రేపు సాయంత్రం 6 గంటలకు పెరంబూరు పటేల్ రోడ్డుకు ఎదురుగనున్న మైదానంలో హిందూమహాసభ ఆధ్వర్యాన పాకిస్తాన్ ప్రతికూల ప్రచారం జరుగుతుంది.

కార్యోపేతను సామాన్య సమావేశం జూన్ 16 వ తేదీ సాయంత్రం 4½ గంటలకు జరుగును.

లివరైట్సుకంపెనీ

హెడ్ ఆఫీసు: తణుకు పో॥ గోదావరి.

బైనిన్ అమారానేవించుటకు ముందు

తరువాత

శక్తి, సామర్థ్యములు క్షీణించినప్పుడు, అలసట చెందినప్పుడు, నీరసముగా నున్నప్పుడు బైనిన్ అమారాకు మించిన బలవర్ధక ఔషధము మరొకటి లేదు. అది శక్తి సామర్థ్యములను కలుగజేసి శరీరమునకు, ఉత్సాహమును, సుఖమును, ఆరోగ్యమును చేకూర్చును.

తయారుచేయువారు:
అలెన్ & హాన్‌బరీస్ లిమిటెడ్
క్లయివు బిల్డింగ్సు,
కలకత్తా.

BYNIN AMARA

నీరసమునకు
బైనిన్ అమారా

B44.1.39.

మహాసూర్యావర్తి
పైత్యరోగాలకు మంచిది
తు॥ 1-కి రు. 5.
ఆర్వరసాయనశాల, ముక్త్యాల.



మన జీవితములు వ్యవసాయదారుని మీదనే ఆధారపడి యున్నవని పట్టణవాసులకు యుద్ధమువలన కాని తెలియలేదు. హిందూదేశపుపరిశ్రమల, వృత్తుల యభివృద్ధి పూర్తిగా అందరి సుఖజీవనములమీదనే ఆధారపడియున్నది. అందులో ముఖ్యమైనది ప్రజలకు, పశువులకు కావలసినంత ఆహారము.

ఎక్కువభూమి దున్ని, విస్తార వ్యవసాయముచేసి, మంచివిత్తనములునాటి, నవీన పద్ధతులమీద సాగుబడిచేయుటకు పశువులకు మిక్కిలి మేత కావలయును. ఎక్కువగా ధాన్యము పండించినప్పటికిని, పశువులకు కావలసినంత మేతవుండిన కాని మన ఆహారమునకు సరిపోవునంత పాలు దొరకవు. కర్షకుడుమాత్రమే మనకొరకు యీ శ్రమయంతయు పడగలడు. కాని వానికి కావలసినంత సహాయ మత్యవసరము.

మీకు వ్యవసాయ దారునితో ఏవిధమైన సంబంధము లేనప్పటికిని, ఈవార్తను వానికి తెలియపరచుము; మార్కెట్‌లో ముఖ్యావసరముకాని పంటలను పండించవద్దని చెప్పుము.

అధిక ఆహారమును పండించుడు

హిందూదేశపు యుద్ధదళమును తయారు చేయుడు